గోలకొండ

ప్రతి సోమ, గురువా

సం॥ చందా రూ. ౬ 1025ఠి జులై

సంపుటము ౧౧ } ...తూపుబః
శా. శ. ౧౮౫౯ శ్రీ ధాత

పంచదార పరిశ్ర

చెరకు

ప...

అవాంతర . పరిశ్రమలు

చెరకును పిప్పిచేసి రసమును పూర్తిగా తీసి వేసినపిమ్మట బగాశె "Bagasse" అను పిప్పి మిగులుచున్నది. నల్లనిస్ఫటికములతోను, పాకముతోను కూడిన మాసకేటు (Massacuite) అను పదార్థమునుండి పంచదారతీసివేసిన పిమ్మట ఎందుకుగాని పనికిరాని మొలేసను, (Molasses) నల్లని తుమ్మజిగురువంటి పదార్థము సగముద్రవముగాను,సగము ఘనముగాను నుండి పరిశ్రమాలయము బయటకు కొంపోం... గోతులలోనో, గాదులవంటి పెద్దడబ్బాలలో ...చున్నవి. మలినరసమును ఫిల్టరు ... వడపోసి. నిర్మలము గావించు ...రమంతయు దళసరిరొట్టెవ ...టకు తీసివేయుచున్నది ...లు పరిశ్రమాలయములందు ...ములు (Bye products) ...దుం చెనను అవాంతర ఫలితములు, ...లకాక వాటిని తగువిధమున ఉప...కపోయినయెడల పరిశ్రమకు నష్టము ...ల్లటమేకాక వాటిని దూరముగ కొనిపోవుటకుగాను ధనవ్యయమగుచున్నది

పిప్పి ఉపయోగములు

చెరకుపిప్పిని సాధారణముగా నంతయును కొలిమిలో వంటచెరకునకు బదులు ఉపయోగించుచున్నారు. ఈపిప్పియంతయు కూడ ...రి చాలకుండ ఉండును. కాని, అమెరికా మున్నగు దేశములలో ఈపిప్పినుండి తెల్లనిముద్దవంటి గుజ్జును (Pulp) తయారుచేసి దానినుండి తెల్లకాగితములను తీసి, ఎక్కువలాభమును పొందవచ్చునని యెంచి, చాలమంది అనేకప్రయత్నములు చేసిరి. కాని ఆప్రయత్నములన్నియు విఫలములైనవి. మిగిలిన గడకల్లి మొదలగు వాటినుండి సులభముగాను, చౌకగాను కాగితమును తయారుచేయగలుగుటచే చెరకుపిప్పి వాటితో పోటీ మానుకొనవలసి వచ్చెను. సెలోటాక్సు ...ట్టలను తయారుచేయుటకు ఈపిప్పి కొంతవర...పయోగపడుచున్నది. ఈపిప్పిని కొంత మొ...లేసుతో కలిపి పశువుల కాహారపదార్థముగా ...యోగించుచున్నారు. చెరకుగడనుండి కొ...యబడిన ఆకులను వాటిని ముక్కలుగా కల...పిప్పితో కలిపి పశువులశాలలో కొన్నా...ప్పిచెత్త పశువుల మలమూత్రములలో ...కల్లి మంచిసత్తువగల ఎరువు తయా...నోట్ల...ది.

...యొక్క ఉపయోగములు

డెను. ఈ...లె అట్టకట్టు మలినపదార్థము (ప్రె ౧౦౦౦ ...Press-cake) అనబడుచున్నది. రస ...చెప్పబ... అమ్లములు [ఆసిడ్సు],లవణములు [సాల్ట్సు] మున్నగునవి, రసమును పరిశుభ్రపరచుటకుగాను దానితో కలుపబడిన సైము, కార్బొనేట్సు, సల్ఫేట్సు, ఫాస్ఫేట్సు మున్నగు రసాయనపదార్థములన్నియు మడ్డిక్రిందను ప్రెస్సుకేకులో నిమిడియున్నవి. అందుచే వీనిని ఎరువుగా నుపయోగించినచో కొంతవరకు నేల ...కుపంటకు ఎరువులనిమిత్తమగు ఖర్చుతగ్గించి ఎక్కువలాభమును పొందవచ్చును.

మొలేసను ఫలితములు

పైన చెప్పబడిన రెంటిలోను ముఖ్యమగునది, ఎక్కువ లాభనష్టముల చేకూర్పగలది మొలేసను. అయినాను వీండ్లకితము దాక మన హిందూదేశమున నుప్పుడు పరిశ్రమాలయముల కిన్ని ఎక్కువలేకుండెను. అందుచే ఈఫ్యాక్టరీలలోను, ఖాండుసారి పరిశ్రమనుండియు ఉత్పన్నమగు మొలేసను అంతయు చాలమట్టుకు పొగాకుపరిశ్రమ కుపయోగపడుచుండెడిది మరి కొంత దేశీయసారాయి పరిశ్రమలో నుపయోగపడుచుండెడిది. ప్రస్తుతకాలమున ఈ రెండు పరిశ్రమలుకూడా మిక్కిలి క్షీణించియుండుటచే మొలేసనుయొక్క ఉపయోగములు నాటికి ౭౦ వంతులు పడిపోయినది కాని ఈకొద్ది కాలములోనే అనేక పరిశ్రమాలయములు లేచుటయు, కొన్ని దేశీయ బెల్లపు పరిశ్రమాలయములు శుద్ధి కర్మాలయములుగా (Refineries) మార్చబడుటయు తటస్థించినది. అందుచే మొలేసను ఉత్పత్తి అమితముగా వదికమైపోయినది.

సంవత్సరము	మొలేసను ఉత్పత్తి [టన్నులు]
౧౯౩౦-౩౧	౨౬౯౦౦౦
౧౯౩౧-౩౨	౩౬౭౦౦౦
౧౯౩౨-౩౩	౫౦౦౦౦౦
౧౯౩౩-౩౪	౪౩౦౦౦౦
౧౯౩౪-౩౫	౪౧౦౦౦౦

మొలేసను పరిస్థితులు

ఇంతవరకును జావా మొదలగు ఇతరదేశములనుండి మొలేసనును దిగుమతిగావించుకొను చున్న... కొనలేక వ... మొలేసులో చక్కె... చే అదిరెండవ తరగతి బెల్ల... వీలుగానున్నది ఇట్టిపరిస్థితులలో ... నకు ఒకఆశా... వచ్చుటకూడ ౧౯౩౦-౩౧ సం॥లో మొలేసనుధర ... ౧కి రూ ౨-౧౪-౦ వరకు పెరిగినది టారిఫు బోర్డువారు మణుగు మొలేసనుకు రూ ౧-౪-౦ వచ్చునని యు, అందుచే పరిశ్రమ అధికారులకు నష్టము వాటిల్లదనియు చేసినఅంచనాలన్నియు నిష్ప్రయోజనమైనవి. ఈసమయములో మొలేసనుకు ధరసున్న యగుటయేగాక, మీదు మిక్కిలి వాటిని పరిశ్రమసరిహద్దులనుండి తొలగించుటకుగాను అమిత వ్యయమగుచున్నది గోతులలో నిలవయుంచినచో కుల్లి దుర్వాసనలు వెదలి, ప్రాణహానికూడ కలిగించును ఏరులలోకిగాని, నదులలోకిగాని వదలినచో కలరా మొదలగు అంటువ్యాధు లవలీలగావ్యాపించి, పరిశ్రమ ప్రజలకేగాక చుట్టుప్రక్కల నుండు జనసంఖ్యకంతయుకూడ తీరనిప్రమాదము కలిగించును ఇట్టిపనులుచేయుటకు పరిశ్రమాలయచట్టము అంగీకరింపదు కాన, మరేవిధమును అవలంబించుటకు వీలులేకున్నచో పరిశ్రమాలయమును మూయవలసివచ్చును.

మొలేసను విడుదలవి...నములు

సముద్రతీరమునను్న ...ములు మొలేసనును, మరేయి... లేనప్పుడు, సముద్రములో ... వదాగలిక ప్రపంచమ... లవాడు...వసించి, ఓ... కమగుచున్నది. పొగా... గాను ఉపయోగపడుమన... పూర్తిగా తగ్గిపోయినది. ... మునకె మహాలమును వి... ముల... నుడినవి.

[౧] మిథిలేటెడుస్పిరిటు, [౨] పశువుల యాహారము, [3] అహారపదార్థముగా ఉపయోగపడు "ఈస్టు" (Yeast) తయారుచే

ఏ ... చ్చును. ... నూనె ... వాడు ... గత ... పరిశ్రమ ... లో ఇప్ప... స్థితిలోనుం... ఈపరిశ్రమను ... రమునకు అరేడు ... మే సంభవిం... దేశమున ... నేమి, ఏ... ...తేనే ... చేసిరి. ... చాలకాక ... అందుచే ... గించవచ్చ... వృద్ధిలోని ... దుచే ఇతరప... వలంబించు

మొలేస... గా విక్రయి... చాలా ... డబడు ... యు ... వ... కు

డి౯ అ౹పెప్పులో రూ ౧౦౦ల కరెన్సీనోట్లు నమూనాలు రంజాను నెలలో ముద్రించ వాటిలో నొకటి హనుమంతరావు కిచ్చి స్నేహితులకు చూపించినారలనుకూడ ఈ నోట్లు చేయువ్యాపారములో చేర్చవలె రి. కొన్ని నమూనాలను కిషన్ లాలు నమునకును, కొజింఅలీ బాగునకును ఆదే ముతోనే ఇచ్చెను. బ్లాకులు, కాగిత ంగులు కిషన్ లాలుయొక్క ఒకసేవ లో నుంచబడుచు, ముద్రించుసమయ మే ౹పెస్సుకు తేబడుచుండెను. ఈ ంగ నోట్లతో కలిసి హైదరాబాదు మార్పించవలసినదని హా౯ చిరి.

షన్ లాలు కరెన్సీనోట్లపై ముద్రించుయంత్రమును కొని హారిదాసుకిచ్చి రూ

్యలు నలుగురు వాలుగు ప్రణ చాలించబడెను. చేయబడుటకు రెండురోజు పెట్టెలలో బ్లాకులుతమకు కావలెనని వివాదమువచ్చె గోజా కిషన్ లాలు సికిం నారాయణను వరదరాజు న్రమ మునుపటికో జా ఉద తననద్దకురమ్మని కోరెను ఎవరో ఒక నవాలు యింటికి వచ్చునని యు కల నోట్లను ముద్రణ బడికలు చేసికొన వల . హనుమంతరావు ఇంటికిపోయెను. అ నారాయణ, చేకీ , కిషన్ లాలుతం ముని ఒకనినితోడ్కొ ఇంట ప్రవేశించెను. వారలక దానితో ముద్రించిన రెండుకరెన్సీ నోట్లనమూనాలుచూపబడెను. అంతభాగస్థుల పేర్లతో ఒకచిత్తు ఒడంబడికను కొజింఅలీ బాగున్రాసెను అంతట అమ్మినీ అవిషయము నవాబుసంతకముపెట్టించి పూర్తిచేసెదమనిరి. ముస్తీయు ఆతనితో వచ్చినవాడును ఇల్లువెడలి పోయిరి.

మరికొంతసేపటికి ... నిఆతని స్నేహితుడు ఖు పోలీసు అధికారులతో కూడ వచ్చెను. అహారీవార లు అరెస్టుచేయబడిరి. నోట్లుచేయుటలో ఉప యోగించబడిన సామానులన్నియు వశపరచు కొనబడెను.

నాటికి అప్రూవరువాఙ్మూలము అం తటితో నాపబడెను.

నో ఆపెనెను ...బాదులో కిషన్ ట్లు చేయుటకు కావల వి.పి.ద్వారా పంపబడినవి. , కాలమునకు రిషన్ లాల్ చం అ౹పెస్సునుండి జగన్నాథప్రసాదు పేర పెస్సుకొనెను. దానివెల ౧౨౦౦ రూ ాయలయ్యెను. మూడురోజులతర్వాత యజ్ఞ నారాయణ పేర నోట్లుముద్రించు బ్లాకుమరియొకటివచ్చెను.

బేగంబజారులో నొకదుకాణములో నుం

హైదరాబాదు; ౪ షహ్రేవరు:— జాలినోట్లకేసులో అరెస్టుచేయబడిన ఎని మిదిమంది నేరస్థులను రిమాండుజైలులో నుంచి నారు. ౧౬ షహ్రేవరు ౧౩౪౫ ఫ. వీరలకేసు విచారణ జరుగగలదని తెలియుచున్నది.

—కొత్వాలి నాజం (మధ్యం) గారి ఇజ్లాసు లో విజయ్య జగన్నాధ్ ప్రసాదు, అనుఇద్దరు నేరస్థులను ప్రవేశపెట్టుచు, వీరవిషయమైన విచారణ పూర్తియైనదని రక్షకభటులవారు చెప్ప గా, న్యాయాధికారి నేరస్థులను రిమాండుజైలుచేయుటకు ఆజ్ఞనిచ్చెను.

సికింద్రాబాదు
అమ్మవారిజాతర

పశుబలితొలగించుట అపూర్వవిజయము

దక్కన్ మానవసేవాసమితిసభ్యులు అమ్మవారిజాతరలో జరుగుచుండు జీవహింసను నాపుటకై కొలదివత్సరములనుండి దీక్షగా ప్రచారము గావించుచున్నారు. పూర్వము ఆషాఢమాసములోని ప్రథమాదిత్యవారమునుండి ప్రారంభింపబడి, ౧౨ దినములవరకు సాధారణపూజలు సలిపి ౧౨ వదినమునకున్ను వేలమేకలు, గొర్రెలు యిక్కడనున్న అమ్మవారి దేవాలయములముందర తెగుచుండెడివి.

కాని ఇటీవల కొలదికాలమునుండియు నిమ్నజాతులనబడెడు [హరిజనులు] వాలమాగిగల దేవాలయములలో పైసమితియొక్క ప్రబోధచే వారుదేవాలయముల ముందర యీహింసకృత్యము చేయక సాత్వికపూజలనే జేయుచున్నారు. అగ్రవర్ణములవారమని గర్వించువారు మాత్రమింకను యీనీచకృత్యముల జేయుచునేయున్నారు.

వడ్ల, కమ్మరిసోదరులు కొందరును, వైశ్యసోదరులు కొందరును మాప్రబోధము నాలించియు, విరమించక పైపెచ్చుమేకలను,గొర్రెలను జంపప్రోత్సాహము నొసంగుచున్నారు.

ఇట్టియవాంతరములు గలిగియు సమితివారొనర్చిన ప్రచారము మార్వాడీలసాహాయ్యముతో బాగుగా నిర్వహింపబడినది. హాగాముఖజారులలో సమితికార్యదర్శియైన ఎ. వి. దత్తాత్రేయశర్మగారొనర్చినయుపన్యాసములు రెండును యెట్టికటికగుండెవారినైనను కరగునట్లు వినువారిహృదయముల చలింపజేసెను పండితసోమనాథరావుగారు మాంసభక్షణమే మానవలెనని బోధించుచున్నారు అదిమంచిదే కాని యింతదూరము మనవారుగ్రహింపలేరు. ఇప్పుడు వెళ్లిదగ్గర యీపశుబలులవాని దేవాలయము లపవిత్రము కాపాడినతిమపరి మనవారిహృదయము మాంసభక్షణము పాపమనిబోధించిన గ్రహింపగలుగునేమోగాని ఇప్పుడే మొదలంట నిర్మూలనము చేయువలయునని మిగులకష్టము. ఒకప్పుడు మొదటికే మోసము సంభవింపవచ్చును కాన పండితులవారు దేవాలయములకడ పశుబలుల మాన్పప్రయత్నించుటే మేలు. శ్రీయుత శ్యామారావుగారి ప్రచారము అహింసనుగూర్చియైనను వీరుమద్యపాననిషేధమునుగూర్చిబొమ్మలుచూపుచు కొంపగిరని మిగుల ... యమైనది శ్రీయుత పోలంపిరయ్య యాదవగారు యింకను యీమద్యపానాదివిషయముల గూర్చియుపన్యసించుటలో పెద్దమాటలను వన్నగారివలెనే వాడుచున్నారు. ఇప్పుడిక్క... తదత్తాత్రేయశర్మగారు అంద... షలోనుపన్యసించుటను ప్రయ... ను. ఎల్లినను గతవత్సరముకన్న ... ళ్లయెదుట రక్తపాతము లేదని ... చూచినవారందర్లోతం ... రివారికపూర్వ ... ను. వీరిల్లే ... న యీ ... లో వాళ్ల ...

నిత్యప్ర...

... జలు ... కష్టస్థలములను ... మనకొందరను ... యులకును ... దము ఈపండుగ ... చేయవలసిన ... అంతయు ... దక్కన్ ... మాజీసులు ... ఈపండుగ ... అమ్మవారుకడ ... గొర్రెలను, ... మేకలను ... జంతువులను ... ఉత్సవములు ... వత్సరము తప్పక ... గొర్రెలను ... అమ్మ ... మేకలను ... అపుకేయ ... వత్సరముగా ... పనిచేయుచున్నారు.

గ్రామ సమాచారములు

...ములలో ...త్య

(...ఖరి)
...౪-౧౦-౪౫:—

...డగట్టుఆమయూర ...ర్ గోలకొండపత్రి విషయమేగదా! ఈప ... మరలయొకహత్య

...రినుండి బియ్యము ములంతీసుకొని రావల ...లియుండెను. రూప్య ...చుండగా త్రోవలో తోరణాలయను గ్రా ఆలంబాడిని హత్యగా ... తీసుకొనిపోయిరట తెలియుటలేదు.

...నిస్టేబిలు ఈయూరికి ...న సాహుకారను తో ...లకో తెలిర ...సము...

జములు ... ...నియను ...గున ...లో, ...తి సమయ ...న్నిండుకులముల ...దుమాసములు గడచెను. ...వవస్తువులు లభించలేదు. వారము ...పున ...ప్పుబత్కమ్మయను సాహు ...కి కన్నము వేసిరి. మరల నాలుగో ...గాండ్లరాజప్ప తోటలో బాగువాణ ...రు. వారలు దెబ్బలు కొట్టి దోచుకొని ... అదుమనిషికి తాకినదెబ్బలు విపరీత ...న్నవి. అధికారులు పంచునామాలుమా చేసుకొనిరి.

పర్గిషాద్ నగర్ రోడ్డుపై ప్రభుత్వపు మోటారుబస్సులు

(విలేఖరి)
మొగలిగిద్ద, ౫-౧౦-౧౩౪౫:—

మొగలిగిద్ద

ఈగ్రామము మహబూబునగరు జిల్లాలో చేరియున్నది. దీనిజనసంఖ్య ౩౧౫౦ అన్నలు ఈగ్రామము పేరు మొగిలిగిద్ద. పూర్వమీగ్రామము మున మొగిలిచెట్లు విశేషముగా నుండెడివట. అందుచే ఈగ్రామమునకీ పేరు కలిగినదని యిచ్చటి జనులనుచుందురు ఇచ్చట రంగస్వామిదేవాలయము ఒకటి పురా...నమైనదిగలదు. మాధ్యమిక పాఠశాల, ... ఆంధ్రబాలికల ప్రాథమిక పాఠశాల, ...పాఠశాల, పోష్టుఆఫీసు, పోలీసు ... కార్యాలయము లుగలవు గ్రామము ... పరిశుభ్రముగాలేవు. పర్గినుంచిషా ... యాగ్రామముమీదుగా మోటర్ ... ...-౧౧-౪౫ ఫసలి ... ఈరోడ్డుపైన ...నడుచు...

...ని ... ఈ... ...ట ...లనుండి ...మంది ...మంటెం ...అవిచ్చు... గతించిన... ...టతిరిగి కలరాయింజక్షనుల... ...టచే మధ్యనకొద్దిగా శాంతించియుండెను. ప్రస్తుతము రెండుమూడు దినములనుండి దినము ...కి నలుగురైదుగురు గతించుచున్నారు. జనులకు చాలభయముగా నున్నదని ఒకవిలేఖరి వ్రాయుచున్నాడు.

జిల్లాలలో సినీమా భవనములలో కట్టుదిట్టములు

మోతీమహాల్ దురంతముచే వ్యాపించి భయము

రాయచూరులో

హైద్రాబాదు నగరమున జరిగిన మోతీమహాలు దురంతముచే భీతిజెంది రాయచూరు "ఆలిటాకీస్" సినిమా భవనమును జిల్లా ఉద్యోగస్థులు పరిశీలించి పాలికరముగా లేఖందున సినిమాలు నడుపుకొనుటకు అనుమతియొసంగిరి. ఇంతకు పూర్వమే సినిమా యజమానులు స్త్రీలస్థలములకు వెళ్లు దారిమెట్లు కట్టి పైనందున ఆస్థలముమార్చి క్రిందిభాగమున స్త్రీస్థల మేర్పరచి, గోషా స్త్రీలకు మరుగుస్థలము లేదనిప్రకటనచేసి, వెల్లడిపరచిరి, ఇందుచే ప్రేక్షకుల సంఖ్య తగ్గినట్లు తెలియుచున్నది.

శిరిపురంజనులలో తలవంపులైన కక్షలు

(ఒకవిలేఖరి)

శిరిపురం, ౩-౨-౩౫.

శిరిపురంఅనే గ్రామము మోరంగపల్లిస్టేషనుకు దాదాపు ౩మైళ్లలోనున్నది. ఈ గ్రామములోని జనులు కొద్దికాలమునుండి రెండుపార్టీలుగా నున్నారు. హిందువులలోనే ఇట్టి భేదములు లుండుట తక్కినమతేసులు చూచి బహు ఆశ్చర్యపడుచున్నారు. పండుగలువచ్చునప్పుడు అందరుకలిసి ఒకచోట గుమికూడుటకు బదులు రెండుభాగములై ఒకగుంపు తూర్పునకును ఒకగుంపు పడమటికి పోవుట ఏర పడినదైనది, రెండుభాగములు లేనప్పుడు ఊర్ప్రజలంతా లేక ... చున్న గుడిలో... ...పీసు ... కలిగిం... లేక ... ఏదేపార్టీలో చేరియున్నా జనులయొక్క మనస్యమాత్ర మైంది దరు అన్యాయనాయకుల బో... తోచుచున్నది.

...కపాట లాభ... రైల్వేస్ అధికారుల... నిర్లక్ష్యము జరుగకుండ తగురీతి ప్రజల కృతజ్ఞతకు పాత్రులగుదు తెల్పుకొనుచున్నాడ.

ఇట్లు
ఒక ప్రయా...

మాధ్యమిక పాఠశా... ఉన్నత పాఠశాల కై ...టకై ప్రజల ప్రయత్న...

భువనగిరిప్రముఖులు హైద్రాబాదుకుపోయి వెళ్లి విద్యాశాఖాధికారిగారితో ... తెలింగారితోను ఉన్నతపా... కొరకై ప్రార్థించి ప్రస్తుతము డబ్బులేద... బువందియుండిరి. తిరిగి నల్గొండజిల్లా ... తాలుక్దార్ గారితో సిల్వర్ జూబిలీ స్మ... ఉన్నతపాఠశాల కొరకై అర్జీలనుకట్టించ... ర్థించగా అంగీకారము తెల్పినట్లు తెలిర... న్నది. ప్రస్తుత మిచ్చటినుండు ఉద్యోగులు ... న్నతపాఠశాలకు ఇంచుమించుగ సరిపోవు... చేయున్నను, దాదాపు ౪౦ మంది భువనగిరి ... ద్యార్థులు పరస్థలములందు ఉన్నతవిద్య న... పించవలసి వచ్చుచున్నను, ఇచ్చటి విద్యార్థి సంఖ్యయు జనాభాయు నల్గొండ మొదల... ఇతర హైస్కూల్ స్థలములలోకన్న ఎక్కువగానున్నను,ఇచ్చట మిడిల్ స్కూల్ స్థా... పబడి దాదాపు ౪౦ సం॥ కావచ్చినను పై ... కారుల అనుగ్రహము లేనిది హైస్కూల్ స్థాపనము దుస్సాధ్యము గాన భగవంతుడు విద్యాశాఖ ఉన్నతాధికారుల హృదయములందు ప్రవేశించి అనుగ్రహము కలుగునట్లు చేయుగాక.

ఒక విద్యాభిమాని.

మన శాసన సభ

రాబోవు సమావేశ కార్యక్రమము

రాబోవు ౧౮-షహరేవరు ౧౩౫౯ ఫ బుధవారమునాడు ఉదయము ౯-౩౦ వేళ శాసనసభ సమావేశమగును.

[అ] ఈ క్రింది చిత్తు శాసనములు పరిష్కరింపబడును.

[౧] కోర్టుఆఫ్‌రైట్సు [భూములహక్కులను వ్రాసి యుంచుటకు]
[౨] శిక్షాస్మృతి [తాజీరాత్] ఫౌజ్దారీజాబితా ల సవరణలు
[౩] రిజిస్టరీ శాసనము యొక్క సవరణ
[౪] స్టాంపు " " "
[౫] కంపనీల " " "
[౬] దీవానీజాబితా " " "
[౭] పురపాలకసంఘ " " "
[౮] వకీల్ల " " "
[౯] హిందూ వితంతూద్వాహ శాసనము.

ఆ) ఈ క్రింది చిత్తు శాసనములు ప్రవేశపెట్టబడు చున్నవి.

౧. కంపనీల శాసనము.
౨. శిక్షాస్మృతి దఫా౩౦౪ అ.
౩. సంరక్షకత్వము (విలాయత్) ఖానూను యొక్క సవరణ
౪. వైద్యవృత్తి కలవారిపేర్లను రిజిష్టరీచేయుటకు శాసనము.
౫ (ప్రభుత్వమువారు జనుల) భూములను తీసికొనుటను గురించిన ఖానూను.

పై వానిలో (అ) సంబంధమగునవి ౯ శాసనములుకలవు. ఇవిఇదివరకు ఉపసంఘమువలన అంగీకరింపబడు తుది పరిష్కారముకొరకు సభ యొద్దుట పెట్టబడుచున్నవి. వీనిలో ముఖ్యమైనది

హిందూ వితంతుద్వాహ శాసనము ... శాసనసభలోనికివచ్చి చాల సంవత్సర ... యినను, ఇంతవరకుశాసనము కాలే ... కేశవరావుగారు ప్రవేశపెట్టి ... కాలములో దీనిని గూర్చి శాస ... అభిప్రాయము సంపాదింపబడిన ... కొందరు ప్రతిఘటించియుండి ... ప్రభుత్వమువారు దీనిని ముఖ్యమై ... ఉపసంఘమున కప్పగించిరి. ఉప ... మువారు వరల మహాసభా పరిష్కారము ... పంపుటకూడ పండిత కేశవరావు గారిజీవితము లోనే జరిగినది. ఇన్ని సంవత్సరములకిదిశాసనసభలోనికి వచ్చుచుండుట సంఘసంస్కారులగువారు సంతోషించదగినది, ఈశాసనమేక గ్రీవముగా గాకపోయినను ఒహు జనాభిప్రాయముతో నంగీకరింపబడవచ్చును. కనుక ౧౮-షహరేవరు ౧౩౫౯ఫ,నాడు సంఘసంస్కారాభిమానులగువారును ఆర్యసమాజ, బ్రాహ్మణసమాజాభిమానులును శాసనసభకువెళ్లి తమకుగల అభిమానము తెలుపవలయును.

హిందూ వితంతూద్వాహ చిత్తు శాసనము

ఉపసంఘము వారి వలన నంగీకరింపబడి వచ్చినట్టియు ౧౮ షహరేవరు ౧౩౫౯ఫ,నాటి శాసనసభలో చర్చింపబడనున్నట్టియు ఈచిత్తు శాసనముయొక్క అనువాదము ఈ క్రింద నియ్యబడినది:—

హిందూ వితంతూద్వాహ శాసనము

హిందూ వితంతువుల వివాహము క్రమమైనదని నిర్ణయించుటకు శాసనము (ఖానూను, చేయుట ఉపయుక్తము కనుక ఈ క్రింది విధముగా ఆజ్ఞాపించబడుచున్నది.—

సంగ్రహనామము, ప్రారంభదినము వ్యాప్తి ప్రదేశము

దఫా ౧. ఈశాసనము "హిందూ వితంతూద్వాహ శాసనము"అను పేర వ్యవహరింపబడవచ్చును మరియు జరీదాలో ప్రకటింపబడిన తారీఖునుండి హైదరాబాదు రాజ్యమునందంతటను అమలులోనికి వచ్చును.

హిందూ వితంతువుయొక్క వివాహము, అట్టివివాహపు సంతతి సక్రమమైన సంతానమగుట

దఫా ౨. ధర్మశాస్త్రములోని వచనముల కర్థము ఇందునకు భిన్నముగా చెప్పబడియున్నను సరే ఆచారము ఇందునకు విరుద్ధముగా నుండినను సరే ప్రతి హిందూ వితంతువునకు వివాహము చేసికొనుటకు అధికారముకలదు. ఇట్టి వివాహమువలన కలుగు సంతతి సక్రమమైనదిగా పరిగణింపబడవలయును.

వితంతూద్వాహమును గురించిన కర్మకాండ నడపుట

దఫా ౩. వివాహము అయియుండినట్టి హిందూ స్త్రీయొక్క వివాహము పూర్తియగుటకై ఏయేశబ్దములు నాడుటయును, క్రియాకలాపము జరుగుటయును, షరతుల నిర్వర్తించుటయును, చాలియుండునో అట్టిశబ్దములనే వాడుటయును, క్రియాకలాపము జరుగుటయును, షరతుల నిర్వర్తించుటయును హిందూ వితంతువుయొక్క వివాహమునకును చాలియుండును, మరియు, అట్టిశబ్దములు, క్రియాకలాపము, షరతులు వితంతువు విషయములో వర్తించవు అను కారణమువలన ఇట్టి వివాహమేదియు అక్రమమనిఎంచుకొన బడజాలదు. కాని, ఏదేని కులములో ఆచారమునుబట్టి మరొకవిధమైన పద్ధతిప్రకారము వివాహవిధి పూర్తియగుచుండిన పక్షమున అట్టి ఆచారమును ఈ దఫాలోని నియమములు బాధించజాలవు.

పదునారు సంవత్సరములకంటెతక్కువ వయస్సుగల వితంతువు వివాహము చేసికొనగూడదు

దఫా ౪. ఈ ఖానూనులో ఎట్టినియమమున్నను సరే, పదునారు సంవత్సరములకంటె తక్కువ వయస్సుగల ఏవితంతువును వివాహము చేసికొనగూడదు. అట్టి వితంతువుయొక్క సంరక్షకుడు (వలీ)ను ఆమెను వివాహము చేయగూడదు,

వివరణము:—ఈదఫాయొక్క కార్యములకొరకు వయస్సులో పదునారవసంవత్సరము పూర్తియైన తరువాత అట్టివితంతువు బాలిగు (వ్యక్తురాలుగా) ఎంచబడును.

చనిపోయిన భర్తయొక్క ఆస్తి విషయమున వితంతువుహక్కు నశించును.

దఫా. ౫: వితంతువునకు వివాహ మగుటవలన ఆమెకు ధర్మశాస్త్రములోని నియమముల ననుసరించి వితంతువు అగుటచేత చనిపోయిన భర్తయొక్క ఆస్తిలో కలిగినహక్కులు అన్నియు నశించును. మరియు ఆమెయొక్క చనిపోయిన భర్తయొక్క ఆస్తికి అతనియొక్క శాస్త్రసంబంధమైన వారసులు, అట్టివితంతువు మరణించినపక్షమున ఎట్లు వారసులగుదురో అట్లే వారసులయ్యెదరు. కాని, ఏదేని కులములోని ఆచారమునుబట్టి వితంతువును (చనిపోయిన భర్త ఆస్తిలో లభించునట్టి) హక్కులు నశించని పక్షమున, అట్టిస్థితిలో పై నియమము వర్తించజాలదు.

ఇతర ఆస్తిలో వితంతువుయొక్క హక్కుల రక్షణము

౬. ౫వ దఫాలో చెప్పియున్న స్థితిలోతప్ప, ఏ వితంతువు కైనను సరే, వేరు విధముగా ఆమెకులభించుఆస్తి తొలగిపోవుటగాని, హక్కు నశించుటగాని, వివాహము చేసికొన్నదనే కారణమువలన సంభవించజాలదు. వివాహము చేసికొనిన వితంతువు, ఆమెవివాహము చేసికొనక యుండినచో ఏయేవారసత్వపు హక్కులులభించునో అట్టిహక్కులే పొందగలదై యుండును.

బోనాలపండుగలో అహింసాప్రచారము

అనేకజంతుబలులు ఆపబడుట

లాలాగూడసిక్కుతోట,బోయినపల్లిలో ప్రచారవిజయము

నిన్నటిరోజు పలుతావులలో అమ్మవారి పూజలు జరుగవలసియుండెను. అనేకజంతువులను బలియిత్తురని అనుమానింపబడెను. మానవసేవా సమితివారి కోరికపైన హైదరాబాదు జీవరక్షాజ్ఞాన ప్రచారక మండలివారిపక్షమున ఉపదేశకులు సత్యనారాయణమూర్తిగారు భజనపార్టీని వెంటబెట్టుకొని మండలిలారీలో ఉదయము పరోపకారిణీ బాలికాపాఠశాల; సికింద్రాబాదువెళ్లిరి. లాలాగూడవిద్యార్థిభజనసంఘమువారి ఆహ్వానముపై అక్కడనున్న ప్రచారకులు శ్రీయుతులు పం॥ సోమనాథరావు, శ్యామారావు, వీరయ్య, రామస్వామి, రాజరత్నం గార్లును, మారువాడీ ప్రముఖులగుహన్సరాజ్ మహాలాల్, పున్నమచంద్‌గార్లును రెండుమోటారులలో లాలాగూడెమునకు ౧౦.౯ లకు వెళ్లిరి. భజనకీర్తనలు పాడినతర్వాత శ్యామారావుగారు మద్యపాననిషేధ చిత్రప్రదర్శనము చూపుచు జంతుబలి మానుడనిబోధించిరి. పిదపఅందరును బోయినపల్లికి ప్రయాణమైరి. దారిలో సిక్కుతోటయను గ్రామమున మహంకాళిగుడిముందు పచ్చనితోరణములు, పలుకైపుల తెల్లగోడలు చూపరుల నాకర్షించుచుండెను. గ్రామమున రెండుపార్టీల వారుండిరి. ఒకపార్టీకి శ్రీ జి. నారాయణరెడ్డి గారనియు రెండవపార్టీవారికి సిక్కు ప్రముఖులు శ్రీ రతనసింగు అనియువాడుక. ఈసిక్కు ఇదివరకు పట్టుదలతో జీవహింస చేయించెడివాడు. ఈసంవత్సరమునుండి పశుబలి చేయుననియు, దేవాలయముముందు ఇతరులచే చేయనివ్వననియు ఒట్టుపెట్టుకొనెను. శ్రీ నారాయణరెడ్డిగారి అనుచరులు జీవహింస తప్పక చేయ సంకల్పించుకొని గ్రామస్థులను దానికై ప్రోత్సాహపరచుచుండిరి. నారాయణరెడ్డిగారు మాత్రము ప్రజలు చెప్పునట్లు ప్రోత్సాహకులుగా కనబడకుండిరి. పోలగుడి పూజారియగు "మారిముత్తు" ప్రజల పైన వాక్లు వేస్తూ ... కొరకదననిప్రమాణము చేయుచుండెను. మారువాడీసేట్ పున్నమచంద్. ... గార్లు పోలీసు సహాయ్యమునపేక్షించిరి సాయంత్రము ౪ గంటలకు (S D P) పోలీసు సూపరింటెండెంటు శ్రీ. గణేశసింగు గారు తగుబలముతో ... ప్రత్యక్షమైరి. జీవరక్షాజ్ఞాన ప్రచారక భజన పార్టీవారు ఒహు కరుణాప్రదమైన కీర్తనలుపాడిరి. పశుబలిని చేయుటకు సాహసించువారు లేకుండిరి గ్రామములోని స్త్రీలు సుమారు ౭౦ మంది బిందెలుపట్టుకొని పూలుపండ్లు తెచ్చి దేవికానుకనర్పించి వెడలిరి, కుమ్మరిగుట్టనుండి రెండు... లో ... గుడిలోపల అలయములో ... పరుగెత్తునట్లు ప్రదక్షిణము చేసి ... జరిపిరి. ఆవేశాపరులను ... మగవాడు గుడిముందు ... అరవ తేజముతో ... క్రిందబడుడు

హైకోర్టు న్యాయమూర్తులు గుల్బర్గాకు పోవుట

ప్రధాన న్యాయమూర్తి అల్లుని వివాహ సందర్భము న

హైదరాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తియగు నవాబు మిర్జా యారు జంగు బహద్దరుగారు, హైకోర్టు కార్యదర్శియగు మౌల్వి మహమ్మదు బాయి గారు రైలులోను, హైకోర్టు న్యాయమూర్తి నవాబు జీవన్ యారు జంగు బహద్దరుగారు మోటారులోను, న్యాయమూర్తి నవాబు ౯ జీయార్ జంగు బహద్దరుగారు బొంబాయి మెయిలులోను గుల్బర్గాకు వెళ్లినటుల తెలియుచున్నది.

నిజాం ప్రభువు గారి రజతోత్సవ ప్రారంభ దినము

నిజాం ప్రభువుగారి రజతోత్సవము (సిల్వరు జూబిలీ) చ౧౨ ఫర్వర్ది ౧౩౪౬ ఫ (౧౯ ఫిబ్రవరి సన్ ౧౯౩౭) నుండి ప్రారంభింపబడి ఈదుల్జుహా పండుగవరకు జరుగును. తత్సంబంధము లైన ఇతర ఆటలు, చిత్రములు మొదలగునవి కర్నూలకూడ ౧౧ అర్దిబెహిష్తు ౧౩౪౬ ఫ. (౧౬ మార్చి ౧౯౩౭) వరకు జరుగుచుండును.

నగరాభివృద్ధి శాఖవారు నగరోద్యానమునందు రజతోత్సవప్రదర్శనము నొకదాని నేర్పరతురు. చూడవచ్చినవారలకు వినోదములను ఏర్పాటుచేయుటయేగాక, ఈప్రదర్శనము నిజాం రాష్ట్రముయొక్క ఆర్థిక పారిశ్రామిక సంపదను వృద్ధిచేయుటకుగల అవకాశములను కూడ సూచించుటకును ఉద్దేశింపబడినది. వాలాషాన్ కర్నల్ ప్రిన్సు మొఅజంజా బహద్దర్ గారు అధ్యక్షులుగను రైట్ ఆనరబుల్ సర్ అక్బరు హైదరి, నవాబ్ మెహిదియార్ జంగు బహద్దర్, టి జె టాస్కరు గార్లు సభ్యులుగనుగల ఒకసంఘము ఈప్రదర్శనమును నిర్వహించుటకై ఏర్పడినది. సంస్థానమంతటను రజతోత్సవనిధికై వసూలు చేయబడు ద్రవ్యముతో ఉద్యానములు, విహారస్థలములు, అనాథశరణాలయములు ఆరోగ్యాశ్రమమొకటి, హుసేనుసాగర్ వద్ద అశ్వశాలయొకటి ఏర్పాటు చేయబడును

౫ వ పేజి తరువాయి

"వారం" "వారం" అని కేకలు వేయుసాగిరి కాని ఒకరోడికిపెట్టునైన యిచ్చినవారు లేకుండెను వాలగుడిశముందు మాత్రము వారివారల పోత్సాహమువలన ఒకడు ఒకరోడిని తలవారుతో నరికి విసిరివేసెను. ఇంతలో పోలీసు వనిని చేరెను. మధ్యాహ్నము ప్రచారముకు జనపదులకును భోజన సదుపాయములు శ్రీ బోయనపల్లి గ్రామపు పేట్ సువాలాల్ గారిచేత్తో చేయబడియుండెను. అక్కడ మాలపల్లెలో కొన్ని మేకలు నరుకబడెనని రూఢిగా తెలిసినది. సాయంత్రము ౫ గంటలకు సిక్కుతోట నుండి మాదువాడివారు తిర్గి బోయినపల్లి పోయిరి. సాయంత్రము వరకును సిక్కుతోటలో జంతుబలి జరుగలేదు. ఇందుకు ముఖ్యముగా జి. నారాయణరెడ్డిగారు, రతనసింగు గారు జీవరక్షాజ్ఞాన ప్రచారకుల యొక్కయు అవ్వాంప్రాప్రియుల యొక్కయు కృతజ్ఞతకు పాత్రులు.

ఇట్లు
౧౩ ౭-౩౬ } కం॥ నం॥ మురారి ప్రచా

స్థానిక వార్తలు

సుంకము చెల్లించక తప్పించుకొని పోవువారి విషయమై ప్రత్యేక శ్రద్ధ

క్రొత్త నాకాలు ఏర్పాటు

సుంకపుశాఖ అధ్యక్షులవారు పన్ను చెల్లించకనే వస్తువులను తీసుకొనిపోవువారల విషయమై చాలా జాగరూకత వహించవలెనని జిల్లాలలో కూడా రహస్యముగా ఏర్పాట్లు చేయించియుండిరి. దీనిఫలితముగా మొన్ననే వస్తురు [పేరా] వద్దనుండి బొంబాయినుండివచ్చుచుండిన ఒకయువకుడు మూడువేల రూపాయల విలువగల బట్టలు, నగలు తీసుకొని సుంకపు పన్ను చెల్లించకనే మోటారులో వెళ్లుచుండుటకని సుంకపుశాఖాధికారులు అరెస్టు చేసి శాసన ప్రకారము తగుచర్య తీసుకొనినటుల తెలియుచున్నది

మున్సఫీ భవన నిర్మాణములు

వ ద్ది

నిర్మాణ శాఖవారు తయారుచేసి దాఖలుచేసిన నక్షాలను పరిశీలించి, న్యాయశాఖ మరియు రక్షకశాఖల కార్యదర్శిగారు సూచించిన ప్రకారము ప్రధానమంత్రియగు మహారాజా సర్ కిషన్‌ప్రసాదు బహద్దరుగారి ఆమోదముచే నిజాం ప్రభువుగారు వద్ది (మహబూబునగరం జిల్లా) తాలూకా ప్రధాన న్యాయస్థాన (మున్సఫీ) భవన నిర్మాణనిమిత్తమై రూ ౩౯౩౩౦-౦-౦ లు శీలు ఫర్మానాద్వారా మంజూరుచేసిరి

యాదగిరి

నిజాం ప్రభువుగారు యాదగిరి తాలూకా, ప్రధాన న్యాయస్థాన (మున్సఫీ) భవన నిర్మాణ నిమిత్తమై హాలీ రూ ౩౯౦౦౦-౦-౦ ఫర్మానాద్వారా మంజూరుచేసిరి.

మాలుజారి ఉద్యోగస్థుల పరీక్ష (౧౩౪౫ ఫ.) లో ఉత్తీర్ణులు

ఉత్తమతరగతి

౧ మౌల్వి అహమదు సాహెబ [సివిలియన్, దువ్వం తాలూకాగా కరీంనగరు] ౨ మౌల్వి గులాం హైదరు [సివిలియన్ భూమ్యాదాయశాఖా మంత్రియొక్క సొంత సహాయకుడు] ౩ మౌల్వి సయ్యదు కలీముల్ల [మదరాసు, అతియాత్ మాల్] ౪ మౌల్వి గలీయొద్దీన్ [సివిలియన్ సహాయకార్యదర్శి మాల్]

కనిష్ఠతరగతి

౧ కిషన్ రావు [గంగాపూర్ తహశీల్దారు] ౨ జార్జిబీర్ [గుల్బర్గా మాలు మదద్గారు] ౩. పరమానందదాసు కేశవలాల్ [లింగసుగూరు తహశీలుదారు] ౪ మౌల్వి ఇజహారుల్లాఖాన్ [మాగాన్పూర తహశీలుదారు] ౫ మౌల్వి సయ్యదు అసరపుహుసేన్ [సుజాపూర్ తహశీల్దారు] ౬. మౌల్వి మీర్ మహబూబు అలీఖాన్ [నాందేడు తహశీల్దారు] ౭. మౌల్వి సయ్యదు అహమదు (పర్కాల తహశీల్దారు) ౮ మౌల్వి సయ్యదు అబూతురాబు (పాకాల తహసీల్దారు) ౯ మౌల్వి మహమ్మదు గౌసుద్దీన్ (ఎల్లందు తహశీల్దారు) ౧౦. మౌల్వి సయ్యదు షమ్సుద్దీన్ మధిర తాలూకా తాత్కాలిక తహశీల్దార్ ౧౧ మౌల్వి సయ్యదు మహబూబుహుసేన్ షౌకత్ జంగ్ బహదర్ గారి యస్టేటు.) ౧౨ మౌల్వి సయ్యదు గులాం మహబూబు (షాపూరు తహశీల్దారు) ౧౩ మౌల్వి బిబిద్దీన్ అహమదు (మెదకు తహశీల్దారు) ౧౪ మౌల్వి సయ్యదు అస్కరీహుసేన్ (షౌకతుజంగు బహద్దురు గారి యస్టేటు) ౧౫ చిత్తారాయుడు (అమరచింత సంస్థానము) ౧౬ మౌల్వి మొయిన్ ఖాన్ (జాగీరుదారు) ౧౭ సయ్యదు అబ్దుల్‌తీఫ్ హుసేన్ (షేక్పూరు అహమదుపూరు) ౧౮ అత్మల్ నారాయణ (భూమ్యాదాయశాఖా కార్యదర్శి ఆఫీసు రిజిష్ట్రార్) ౧౯ మౌల్వి మహమ్మదు అబీదుల్లా [హింగోలీ తహశీల్దారు] ౨౦ మౌల్వి మహమ్మదు అబ్దుల్ హమీదు [జహీరాబాదు తహశీల్దారు] ౨౧ మౌల్వి మహమ్మదు వజీయుల్లా [జనగామ తహశీల్దారు]

మూడు గ్రూపులలోను మాత్రమే ఉత్తీర్ణులు

పగిడి సీతారామానంద ప్రకళ్లసారి తహశీల్దారు] ౨ మౌల్వి మీర్ మహమ్మదు అలీఖాన్ గారు (మొహినాబాద తహశీల్దారు) ౩ మౌల్వి సయ్యదు గౌసు గారు (నవాబు మొయిదుద్దౌలా బహద్దరుగారి పాయిగా)

రెండు గ్రూపులలో ఉత్తీర్ణులు

౧ మౌల్వి మీర్ అబిదు అలీఖాన్ గారు (సివిలియన్ దువ్వం తాలూకాదారు ఔరంగాబాదు) ౨ మిస్టర్ ఫీరోజుషా (షోలాపూరు తహశీల్దారు) ౩ మౌల్వి సయ్యదు నిజాముద్దీన్ గారు [పాల్వంచ తహశీల్దారు] ౪ మౌల్వి మహమ్మదు అహమదు గారు [ములుగు తహశీల్దారు] ౫ మౌల్వి సయ్యదు అబ్దుల్ గఫారుగారు [రాజోరా తహశీల్దారు] ౬ మౌల్వి షరాఫతుల్లా బేగుగారు [ప్రొబేషనరు తహశీల్దారు] ౭ శ్రీయుత గోవిందరావుగారు [అమరాబాదు తహశీల్దారు] ౮ మౌల్వి సయ్యదు గులాం హుసేన్ అహమదుగారు [పాయిగా నవాబు మొయినుద్దౌలా బహదురు] ౯ మౌల్వి మహమ్మదు అబ్దుల్ రవూఫుగారు [నవాబు మొయినుద్దౌలా బహద్దరు పాయిగా] ౧౦ మౌల్వి సయ్యదు మహమ్మదు అలీగారు [నవాబు మొయినుద్దౌలా బహద్దరు పాయిగా] ౧౧ మౌల్వి మహమ్మదు ఫసీయుద్దీన్ గారు [ఉమ్రావుల జాగీరుల సంస్థానం] ౧౨ మౌల్వి మిర్జా నసరాయత బేగుగారు. ౧౩ మౌల్వి మీర్ రియాసతలీగారు [హైదరాబాదు ఖజానదారు] ౧౪ శ్రీయుత శంకరప్రసాదు [నవాబు కమాల్ యారు జంగు జాగీరు]

ఒకగ్రూపులో మాత్రమే ఉత్తీర్ణులు

౧ మౌల్వి హమీదు అహమదు [చెన్నూరు దువ్వం తాలూకాదారు] ౨ మౌల్వి సయ్యదు ముజాహిదుసేన్ [సిరిపూరు తహశీల్దారు] ౩ మౌల్వి సయ్యదు గౌసు [సిద్దిపేట తహశీల్దారు] ౪ మౌల్వి సయ్యదు మహమ్మదు జాఫరు [మెదకు వ్యవసాయశాఖాధికారి] ౫ శ్రీయుత నమింబో [ప్రొబేషనరు. వరంగల్లు] ౬ మౌల్వి అబ్దుల్ రహీంఖాన్ [భువనగిరి వ్యవసాయాధికారి] ౭ మౌల్వి మహమ్మదు [కరీంనగర వ్యవసాయశాఖాధికారి] ౮ అమీర్ అలీఖాన్ [మదద్గారు దిమాం, రాయచూరు. ౯ మౌల్వి మహబూబ్ [పంచశాఖ మదద్గారు. ౧౦ మౌల్వి సయ్యదు గులాంఅఫ్జల్ [పెద్దపల్లి తాలూకా గవర్నమెంటు తహశీల్దారు] ౧౧ మౌల్వి మహమ్మదు వహీదు ఉల్లాఖాన్ [సికిందరాబాదు] ౧౨ మౌల్వి యూసుఫ్ అలీఖాన్ [పాయిగాయిలాకా సంగారెడ్డికి చెందినవారు] ౧౩ మౌల్వి నాసరొద్దీన్ అహమదు [ప్రొబేషనరు తహశీల్దారు] ౧౪ మౌల్వి మసీయొద్దీన్ [ప్రొబేషనరు, బీదరు జిల్లా] ౧౫ మౌల్వి సయ్యదు యూసుఫొద్దీన్ [సివిలియన్, మీర తెమీం మధిరమహాలువారు] ౧౬ మౌల్వి సయ్యదు మొయినుద్దీన్ గారు ఖాద్రీ [హుమ్నాబాదు తహశీల్దారు] ౧౭ మౌల్వి సమీఉద్దీన్ [ఖానాపూర తహశీల్దారు].

హరినిధ

ఘూల్ పేటలో బాబా మోహన్ దాస్జీగారి మఠములో శ్రీమాన్ పండిత దుర్గాశంకర్ [అక్కొన్న వాస్తవ్యులు] గారు ప్రతిరోజు సాయంత్రము ౫గంటలనుండి రాత్రి ౮ గంటల వరకు మహాభారత కాలక్షేపము హరికథా రూపమున యింకను ౧౫-౨౦ రోజులవరకు జరుపగలరని తెలియుచున్నది.

రెండవ తాలూక్దారుకు ప్రభుత్వఖర్చుతో ఇల్లు

ప్రధాని మంత్రియగు మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహద్దురుగారి ఆజ్ఞపై పీపుల్సు వర్క్సు (రహదారుల) శాఖ మరియు నిర్మాణశాఖవారు బోదన్ రెవిన్యూ తాలూక్దారు [నిజామాబాదు జిల్లా] గారి నివాసార్థమై భవనము నిర్మించుటకొరకై రూ ౧౯౩౦-౦-౦ లు మంజూరుచేసిరి.

ఆ సుధాతన్వికి ఆ మధురమూర్తి-!


ఆమెకు అన్నీవున్నవి, కాని ఆనందసామ్రాజ్యమునకు పట్టము కట్టుటకు ఒక పసిపాప లేదు. అది ఆమె హృదయస్థ విచారమునకు కారణము.

—గర్భము నాశించిన రోగములు ఆమెకు చింతను కూర్చుచుండినవి. అందువలన ఆశయుండినను అనుకూలమగు అవస్థ ఉండదని! ఆమె కొకేమార్గము—"లోధ్ర" సేవనము. ఆమె "లోధ్ర"ను కీర్తించినది. సేవించినది. ఆ సుధాతన్వికి ఆ మధురమూర్తి ఉదయించినాడు ఆమె జీవితము నేడానందమయము.

"లోధ్ర"

గర్భాశయరోగనివారిణి

స్త్రీలపాలిటి వరప్రసాదము


కేసరికుటీరం, మద్రాసు. ఏజంట్లు: సీతారాంజనరల్ స్టోర్సు, బెజవాడ.

ప్రభుత్వ గ్రంథాలయ పరిపాలక వర్గము

హైదరాబాదు స్టేట్ లైబ్రరీ [ప్రభుత్వ గ్రంథాలయము]ని పరిపాలించుటకై డాక్టర్ ఖాజీ ... అసిఫియా గ్రంథాలయము యొక్క ... మొహియిద్దీన్, కలకత్తా ఇంపీరియల్ లైబ్రరీ పరిపాలకులలో నొకరగు ఖాన్ బహద్దర్ అసదుల్లా గారు బొంబాయి విద్యాపీఠమునకు చెందిన ... హిందాని గారలు సభ్యులుగాగల ఒక సలహా సంఘము ఏర్పరచబడినట్లు తెలియుచున్నది

హైదరాబాదు ఫెడరేషనులో చేరు విషయము

ప్రజాభిప్రాయము ప్రకటించుటకై అనుమతి

ప్రభుత్వమునకు కొందరు ప్రముఖుల విజ్ఞప్తి

మ.ఘ.వ. నిజాం రాష్ట్రము ఫెడరేషనులో చేరువిషయములో ఈరాష్ట్రమందలి ప్రజలయభిప్రాయమును ప్రకటించుటకు అనుమతీయవలసినదిగ కొందరు హైదరాబాదు నగరవాసులగు అధికారేతరులు ప్రధానమంత్రి గారికి విజ్ఞప్తిని పంపుకొనినారు. సంస్థానములు ఫెడరేషనులో చేరువిషయమున కడపటిసారినిర్ణయము ఇపుడు చేయబడనున్నదికావున, ఆనిర్ణయమును నిజాం ప్రభుత్వమువారు చేయులోపల, ఇక్కడి ప్రజాభిప్రాయమును గమనించదగునని సూచించిరి.

...బాదు హైకోర్టుకు ... న్యాయమూర్తి

...బాదు హైకోర్టులో కొన్ని ఏండ్లకో ... పరిష్కరించబడక నిలవబడియున్నట్టి ... వ్యవహారములను పరిష్కరించుటకై క్రొత్తగా నియమింపబడిన ముఖ్య న్యాయమూర్తి మౌలానా అబ్దుల్ కాదర్ బాదాయూనిగారు గతఆదివారము ... ప్రధాన మంత్రియగు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదర్ గారి వద్దకు వచ్చి తమ ఉద్యోగసంబంధమగు ప్రమాణమును చేసికొనిరి.

ఉద్యోగవిషయములు

ప్రధానన్యాయమూర్తులగు వేంకటరామకృష్ణారెడ్డిగారు ౧౦ దినములు సెలవుతీసుకొనిరి.

ప్రధానమంత్రియగు మహారాజ సర్ కిషన్ ప్రసాదు బహద్దరు గారిఆజ్ఞ ప్రకారం ఖాళీవున్న రెండు రెండవతాలూకాదారి పదవులలో ఈ సంవత్సరము మాల ఉద్యోగస్థులపరీక్షలో ఉత్తీర్ణులైన మౌల్వీసయ్యదు కలీముల్లాగారు [భాగ్యనగరు] మరియు మౌల్వీమిర్జా అహమదు ఫారూఖుబేగు గారు [సివిలియనులు] తాత్కాలికముగా కరీంనగరం డివిజన్ ప్రధానస్థానములో నియమించబడిరి

ప్రభుత్వమువారి ఆజ్ఞప్రకారము మౌల్వీగులాంఖాదరు బి ఏ [సిటీకాలేజి ఉపన్యాసకులు]గారు పరీక్ష జవాబుదారీలో ఉత్తీర్ణులైనందున ఈసంవత్సరం అర్దిబేహెస్తు మాసము నుండి రు ౨౫౦ నుండి రు ౪౦౦ గ్రేడులోకి మార్చబడిరి.

జిల్లాపోలీసు ముఖ్యశాఖయొక్క సదర్ నాయబ్ నాజిం అగు జి ఏ. అండర్సన్ గారు రెండు నెలల సెలవు తీసికొని గతశుక్రవారము సాయంకాలము స్వదేశమగు ఇంగ్లాండుకు ప్రయాణమైరి ఇపుడువారిస్థానములో ఆదిలా ముఖ్యపోలీసు [అపరాధశాఖ]యొక్క మొహతెమీం అగు సయ్యద్ అలీకాజింగారు నియమిస్తిరి.

రాకపోకలు

నవాబు మెహిదియారుజంగు బహద్దరుగారి కుమారులగు నవాబు మహమూదు అలీఖాన్ మరియు నవాబు మసౌదుఅలీఖాన్ గారలు విద్యాశిక్షణముకొరకై అలిగడునకువెళ్లినటుల తెలియుచున్నది.

మౌల్వీ మొయియొద్దీన్ అహమదు [సుంకపుశాఖఅధ్యక్షులు]గారు లింగ్సుగూరు మరియు మహబూబునగరు సంచారమువెళ్లియుండి, తిరిగి నగరము దయ చేసిరి.

ప్రధానమంత్రియగు మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహద్దరు గారి ఆజ్ఞప్రకారము మౌల్వీ యూసఫ్ అలి కంటరీమున్సిఫ్ గారు,ఆస్థానములో నున్నంతవరకు రు ౫౦ల వరకు విలువగల వ్యవహారములను పరిష్కరించుటకు వారికి అధికార మీయబడినది.

హాఫిజ్ గులాంమహమ్మదు హుసేన్ [మున్సిపు తాలూకాబోధన్]గారు ౨౯ దినములు ఫర్వర్ది ౧౩౪౯ ఫ నుండి ౨౯ దినాలసెలవు తీసుకొనినందున వారిస్థానములో మీర్ ఒమరొద్దీన్ అలీఖాన్ [...బాదు వారు]గారిని తాత్కాలికముగా నియమించిరి.

శాసనసభ సభ్యత్వము హెచ్చించుట

... నవాబు ... యారుజంగు బహద్దరు [నగరరక్షక ...]గారు మరిరెండు సంవత్సరములు శాసనసభ ... ౧౩౪౯ ఫ ... శాసనసభలో ... పెంచుటకు అంగీకరించిరి

తాలూకానిర్మలలో చేరిన ... మరియు ఆదిలాబాదు మొదటి ... కొరకు రూ ౫౦౦౦లుపాలీలు మంజూరు చేయుబడినవి.

ముద్రాక్షరశాల ప్రారంభోత్సవము

౭ మహాశేవరు ౧౩౪౯ ఫ. సాయంత్రము బందాలస్మాను ఫైజ్ ... ముద్రాక్షరశాల ప్రారంభోత్సవము బందాలిస్మాను కార్యాలయ యజమానియగు హకీముహమ్మదు మొయినుల్లాగారి ప్రోత్సాహముచే నవాబు సర్ నిజామతుజంగు బహద్దరుగారి అధ్యక్షతన జరుపబడెను. ఇందులో చాలా ఉన్నతోద్యోగులు హాజరైనవారి ముఖ్యులు నవాబుసర్ అమీన్ జంగు బహద్దరు, నవాబుహాషిం యారుజంగు బహద్దరు, నవాబు అక్బరుయారుజంగు, రాజా బహద్దరు వేంకటరామారెడ్డి, మౌల్వీ మొయియొద్దీన్ అహమదు, మౌల్వీ ... అహమద, శ్రీయుత జి. రఘునాథమల్ బ్యాంకరు మొదలగువారుకలరు

కార్యాలయ యజమాని హకీంగారు ముద్రాక్షరశాలలో జరుపవలసిన ఆవశ్యకరకార్యములు మరియు యిదివరకు జరుపబడిన కార్యములునివేదించి ఆహ్వతులవారికి పూలహారము తొడిగిరి తర్వాత అధ్యక్షులవారు ముద్రాక్షరశాలగురించి చాలాశ్లాఘ్యముగా ఉపన్యసించిరి. తర్వాత విందుజరిగినది సభ్యులకు పూలహారముతో సత్కరించిరి.

రఘునాథ్ మల్ బ్యాంకు శాఖ స్థాపన

అడ్డిగమెట్టులో ఉస్మానియావిద్యాపీఠ స్థలావరణలో గతశనివారము సాయంకాలము ఆ విద్యాపీఠము యొక్క ప్రొఫెసర్ ... అగు కాజీమహమ్మద్ హుసేన్. యం ఏ యల్ యల్ బి [క్యాంటబ]గారు రఘునాథమల్ బ్యాంకుయొక్క ప్రారంభోత్సవమును జరిపిరి పైనిఉద్యోగులును విద్యార్థిఉద్యోగులును ఆఉత్సవమునకు వచ్చియుండిరి అందరును ఉపహారముతో సత్కరించబడిరి.

మంజూరి

కరీంనగరుజిల్లాలో చేరిన తాలూకా ... ఆబాదులో ప్రధానన్యాయస్థాన [మున్సిఫీ] ... నిర్మాణ నిమిత్తము రు ౩౭౦౦౦లు పాలీలు మరియు ఔరంగాబాదు జిల్లాలోచేరిన భోకర్దన్ సడకు వేయించుటకై రు ౧౨౨౦౦లు పాలీలు ఫర్మానుద్వారా అనుమతింపబడినది

బజారు ధరలు

వద్దువైరామనగారు

(హైదరాబాదు ఉస్మానుగంజు)

౯—౨౦—౧౩౪౯ ఫ. ౧౧ శనివారము

			పల్లా 1కి రు. అ. ప
గోధుమలు		..	౧౮-౧౯
... తెల్లవి	మొ॥	..	౧౮।౪-౧౯
బియ్యము సన్నవి	క్రొ॥ మొ॥	..	౧౨౫-౧౩
.. సాంబారాలు	క్రొత్తవి	..	౧౮-౧౮౪
.. సాంబారాలు	పాతవి	..	౧౬౪-౧౩
.. కొత్త ...		..	౧౭-౧౭౪
.. క్రిష్ణా ...లు	క్రొత్తవి	..	౧౯౫-౧౬
.. ...	క్రొత్తవి	..	౧౮-౧౮।
.. ...	పా॥	..	౧౯-౧౯।
.. ...డీలు		..	౨౯-౨౬
.. ఆవ ... సన్నబియ్యం		..	౩౯-౪౦
.. ... బియ్యం		..	౩౬-౩౩
కందులు	పెద్దవి	..	౭-౭।
కందిపప్పు	చిన్నవి	..	౧౩౫-౧౮
... పెసలు		..	౧౦-౧౦।
పెసరపప్పు		..	౧౯-౧౯।
నల్లపెసలు		.	౬-౬।
మినుములు		..	౭।-౭౪
మినపపప్పు		.	౧౮౫-౧౯
శనగలు		..	౩-౩।
కొర్రలు		..	౭౪-౧౦
...		.	౧౨౪-౧౨౫
సెనగలు	క్రొత్తవి	..	౧౦౫-౧౧
పుట్నాలు		..	౧౨-౧౨।
తవుడు		..	౩-౩।
పల్లీగింజలు		..	౨౪-౮
అలసందలు		..	౭-౭।
అనుములు		..	౬౫-౭
బటానీలు		.	౬।-౬౪
తెల్లనువ్వులు		..	౨౨౪-౨౩
బెల్లము		..	౧౦౪-౧౧
ఎఱ్ఱ చక్కెర		.	౧౮౪-౧౯
తెల్ల చక్కెర		.	౧౨।-౧౨౪
వేరుసెనగ	చిన్నవి	..	౧౬౫-౧౭
పసుపు		.	౧౦-౧౨
మిరపకాయలు		.	౨౦-౨౧
చింతపండు క్రొ॥ మొ॥		.	౧౬-౬౪
అల్లం	12 శేర్లకు మొదలు		౩౫-౮
నెయ్యి	40 శేర్లకు		౮౧-౮౨
పుల్లగడ్డ	పల్లా 1కి		౯౫-౨
ఉల్లిగడ్డ	..		౩।-౩౪
వేరుసెనగనూనె	12 శే॥		౮।-౮౪
చింతపండు పాతది			౧౨-౧౮
కుసుములు			౧౦।-౧౦౪
కడ్డినువ్వులు			౧౯-౧౨
...లు	పల్లా ౧ కి		౮-౮౪
ధనియాలు	మణుగు ౧౨		౧౪-౧౪౨
మెంతులు మణు॥			౨।-౨౪
సాంపు	శే॥ ౪౦		౭౪-౧౦
ఆముదాలు			౧౮-౧౮౪
ఆవాలు	..		౬।-౬౪
...ంది	౧౦౦ తు॥		౯౬-౯౬౪
...కారము	తు౧		౮౧౪-౮౧౫
...లు	..		౨౬౪-౨౬౪౨



గోలకొండ పత్రిక

ధాత నామ సం॥ ఆషాఢ బ॥ ౧౩

గురువారము

వితంతూద్వాహ శాసన పరిష్కారదినము

ఈ మహారేవరు నెల ౧౬ వ తేది బుధవారము నాడు జరుగనున్న మనశాసనసభ సమావేశము చాల ముఖ్యమైనది. ఈసమావేశమునందు కొన్ని ముఖ్య శాసనములు పరిష్కరించబడనున్నవి. వీటిలో హిందూసంఘమునకు చాల ముఖ్యమైనది ఏండ్లకొలదిగా శాసనసభ వారి విచారణలో మూగుచున్న పండిత కేశవరావుగారి "వితంతూద్వాహ శాసనము."

ఈ వితంతూద్వాహశాసనము శాసనసభవారిచే మొదటిసారి ఆలోచించబడి, తర్వాత శాసనసభచే ఎన్నుకొనబడిన ఒకప్రత్యేకమైన ఉపసంఘము వారిచే పరిశీలించబడినదై దాని రచయితయగు కీ॥ శే॥ పండిత కేశవరావుగారి కాలములోనే ఉపసంఘమువారిచే శాసనసభవారి పరిష్కారమునకు పంపబడినది. ఈపరిష్కారము ఈసారిసమావేశములో జరుగవలసియున్నది.

మరల మేము యిప్పుడు వితంతువివాహములు హిందూ ధర్మశాస్త్రసమ్మతములా కావా అనుచర్చకు దిగజాలము. శాస్త్రచర్చ ఒకరికంటె ఒకరుమించిన గొప్పగొప్ప పండితులమధ్య ఈదేశములో ఎంతోకాలము జరిగినది, ఇంకను జరుగుచున్నది కాని ఇంతవరకును సనాతనమ్మన్యులు చెప్పునదే సత్యమైన ధర్మశాస్త్ర సిద్ధాంతమని శాస్త్రజ్ఞులందరచేతను సమానముగ అంగీకరించబడుటలేదు. అనగా ధర్మశాస్త్రవేత్తలలోనే రెండుపక్షములేర్పడినవి, అస్పృశ్యత విషయములోవలెనే వితంతువివాహవిషయమునందును ఇరుపక్షములవారికిని ధర్మశాస్త్రములందు ప్రమాణములు లభించుచున్నవి. ఇక ఎన్నియుగములీపండితులు వాదించినను ఈభేదము తొలగుటకల్ల. ఇంతకును దీనినిబట్టి, ఒకకాలములో వితంతువివాహములు హిందూసంఘమునకు సమ్మతములై యుండెననియు, వేరొకకాలములో నిషిద్ధములైయుండెననియు మాత్రమే ఊహించదగును.

మరల నిపుడు హిందూ సంఘమునందు అధికసంఖ్యాకులు దీనికి సుముఖులయియున్నారు. కాబట్టి మధ్యకాలమున వితంతు వివాహములకు వచ్చిన నిషేధమును ప్రభుత్వమువారు తొలగించుట దుష్కృత్యము కాజాలదు. ధర్మశాస్త్రవచనములమాట నటుంచి, వాస్తవముగా వితంతువివాహము లో స్వతః అతిదూష్యమైనది లేదేని, ప్రభుత్వమువారు కాలబాధితమై నానావస్థలజెందిన ధర్మశాస్త్రవచనములలో అతిప్రాచీనకాలధర్మమును అనుగ్రహించక మధ్యకాలమున వచ్చిన వైఖరినే స్వల్పసంఖ్యాకుల ఆగ్రహముచే చలితులై ఏల శాశ్వతముగ తమ ఆమోదముచే స్థిరపరచవలెనో తెలియుటలేదు.

ఇంతకును ఈక్రొత్త శాసనములో సంఘమును క్రిందుమీదుల తారుమారు చేయగల లక్షణములేవియు కన్పించుటలేదని, ఇదేసంచికలో స్థలాంతరమున ప్రకటించబడిన ఈశాసనమును చదివినవారెల్లరును అంగీకరింతురు. వితంతువులు ధనాశాప్రేరితలై పునర్వివాహములను ఇచ్చవచ్చినట్లు చేసికొనకుండుటకై కట్టుదిట్టముగ మొగట చనిపోయిన భర్త సంబంధమైన ఆస్తిలో ఆమెకు ఏలాటి హక్కు లేకుండ చేయబడినది. ఇక ఆమెకు ఉండగల హక్కంతయు రెండవసారి వివాహమాడిన భర్తయొక్క ఆస్తిలోనే. ఈశాసనముయొక్క సులక్షణమేమనగా ౧౬ ఏండ్లకు లోబడిన వితంతువుకు పునర్వివాహము (అది బాల్యవివాహమగుటచే నిషేధించబడినది. ఇట్లు ఈశాసనము చేయునదంతయు మధ్యకాలమున వచ్చినబాధకమునొకదానిని స్థిరముగా నుండకుండునట్లు చేయుటమాత్రమే. పూర్వము మన ధర్మశాస్త్రములే ఈవిధముగ మారుచుండినవిగదా!

కాబట్టి ఈసమావేశములో శాసనసభవారు వితంతూద్వాహ శాసనమును ఆమోదించి ఏకాలమునందైనను వీరు హిందూధర్మరక్షణకు అర్హులే అనుపేరు నిల్పుదురుగాక! నాగరికత ప్రపంచమంతయు మననడతలను గమనించుచున్నది. ఈమారిన ప్రపంచమునకు మనమర్హులమో కామో ౧౬ మహారేవరు నాడు మన శాసనసభ పెద్దల సిద్ధాంతమును బట్టి తలచబడును. పూర్వమంతయుహిందూధర్మము ఎన్నోదెబ్బలను తప్పించుకొని సజీవముగ నింతవరకు నిలువగలిగినది దేశకాలానుగుణముగ బాహ్యలక్షణములను మార్చుకొనుచుండుటచేతనేయని గ్రహించినచో, తప్పటడుగు వేయజాలము. సంస్కరణానుకూలురగు ప్రజలందరును సంస్కరణపక్షమునకు తమ ప్రోత్సాహమునిచ్చి బలము చేకూర్చుటవలన లాభముకలదు.

మానవప్తపుదావా—హైకోర్టునిగరాని

(విలేఖరి)

ఆంధ్రహిందూ సాంఘిక సేవాసమితి కార్యదర్శులగు సేవకదాస్, మరియు యం.వి రాజాగారలును—రాజారామున్ను చేరియున్న మానవప్తపుదావా నవాబ్ సర్ దార్ యార్ జంగ్ బహదర్ గారియెదుట విచారణకై ౩ మహారేవరు ౧౩౪౫ ఫ. తేది నిర్ణయమై యుండెనుగదా! శ్రీకిషన్ గారు వాజింగారివద్ద ఈవ్యవహారవిచారణను ఇంకొకచోటికి మార్పించగోరుటయు, వాజింగారు అందుకు నిరాకరించుటయు హైకోర్టువారివద్దనుండి అట్టినూర్పుకు ఆజ్ఞ తెప్పించుకొనుట కవకాశమిచ్చుటయు తెలిసినదే. ఆదేప్రకారము హైకోర్టువారు ప్రార్థించిరి హైకోర్టువారు ఈవిషయము ఆలోచించుటకు అంగీకరించిరని తెలియుచున్నది.

మోటరు ప్రమాదము

జమ్మెలు మునీర్ అను మోటారుడ్రైవరుపట్టి [మదదుగారు రెసిడెంటు] గారి మోటారుకు రామకోటివద్ద టక్కరుయిచ్చినందున తేబడిన కేసులో మౌల్వీ మహమ్మదుజామిన్ అలి గారు మొదటిన్యాయాధికారి [ఫౌజ్దారి జిల్లా] గారు తీర్పువ్రాయుచు నిందితునకు రు ౧౦౦ లు జుర్మానావిధించిరి. జుర్మానా చెల్లించనిచో రెండుసెలలు కఠినశిక్ష అనుభవించుటకు శిక్షనగావించిరి.

పురపాలక సంఘ ప్రవేశపు హాల్కాల విభజన

హైదరాబాదు పురపాలకసంఘపు ఓటర్ల సంఘము కొంతకాలముక్రిందట ఇప్పుడుండు పురపాలకసంఘపు హాల్కాలలో కొన్నింటిలో చాల ఎక్కువమంది ఓటర్లును,మరికొన్నింటిలో చాలతక్కువమందియు—ఇట్లు చాలవిపరీతముగా నుండుటచే ఈవిభజనను మార్చి హాల్కాలన్నింటిలోను ఓటర్లసంఖ్య దాదాపు సమానముగా నుండునట్లు చేయుటకై ఒకవిధానమును పురపాలకసంఘమునకు సూచించియుండిరి. ఆవిధానమును అంగీకరించుటకై హైదరాబాదు పురపాలకసంఘమువారు శిఫారసు చేసినట్లు తెలియుచున్నది.

అరబ్బుల హక్కుల రక్షణసంఘము

అరబ్బులహక్కుల రక్షణసంఘము [అంజుమన్ తహఫీజ్ హుకూకుల్ అరబ్] యొక్క సభ్యులు కొన్ని రోజులక్రిందట నొకచోటసమావేశమై, ప్రభుత్వోద్యోగుల కార్యాలయొక్కయు, బిడ్డలయొక్కయు సంరక్షణకై దయదలచి ఉపకారవేతనముల నొసంగవలెనని అరబ్బులకును కొన్ని సౌకర్యములను మ.ఘ.వ. నిజాంప్రభువుగారు చేయవలసినదిగ కోరుటకై తీర్మానమును చేసికొనిరి. తదనుసారము ఆతీర్మాన ప్రతులు మ.ఘ.వ. నిజాంగారి ప్రభుత్వ మంత్రులకును ప్రధానమంత్రికిని పంపుకొనబడినవి.

గోడ కూలి మీదపడుట

మీర్ ఆలంమండిలో వున్న నవాబు కమాలుయారుజంగు బహాద్దురుగారి యిల్లు ఒక భాగముకూలిఒక స్త్రీ, ముగ్గురు బాలురపై పడుటచే వారికి అపాయకరములగు గాయములు తగిలెను. వారలను వెంటనే వైద్యశాలకు చేర్చిరి. కాని, వెంటనే ఒక బాలుడు గతించెను. శవము వారసుల పరము చేయబడినది.

ఊర చెరువు బాగుచేయుట

వరంగల్లు తాలూకాలో చేరిన కత్రపల్లిలో ఊరచెరువు బాగుచేయుటకైరు ౪౦౦౦ లు ఖర్చుచేయుటకు ప్రభుత్వ నిర్మాణ శాఖవారు అనుమతిపొందిరి.

ఖమ్మంతా॥ నుండి మధిరతా॥ కు చేర్చబడిన కొన్ని గ్రామాలు

ఖమ్మంతాలూకాలో దైరా ప్రాజెక్టుక్రింద చేరిన యీ దిగువ పదునాలుగు గ్రామములను మధిరతాలూకాలోకి మార్చుటకు ప్రధానమంత్రియగు మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహదురు గారి ఆజ్ఞయైనది అజూరుసెలనుండి చేరగలవని రహాబరుపత్రిక వ్రాయుచున్నది.

౧. [బ్రహ్మణపల్లి (అగ్రహారము) ౨. సోమవరము ౩ అంగలమడుగు ౪. రాయపూడి ౫. అక్కారం ౬. ఖాసాపురము [అగ్రహారము] ౭. కొండకవలి ౮. గంగవరము ౯. గొల్లపూడి ౧౦. మడికొండ. (అగ్రహారం) ౧౧. బాలరు ౧౨. రాపల్లి ౧౩ భరూపల్లి [ఖుర్దు] ౧౪. బ్రహ్మణపల్లి.

కీ॥ శే॥ టెలిఫోనుశాఖ మొహతెమీం

శ్రీయుత బాలప్రసాదు (టెలిఫోను శాఖ మొహతెమీం) గారు ౭మహారేవరు సం॥ ౧౩౪౫ ఫ రాత్రి గం ౭—౧౫లకు మృతిజెందిరి. అందుచే విషాదసూచకముగా ఆరోజు వారి ఆఫీసునకు సెలవుయిచ్చిరి.

ఉస్మానియా విద్యాపీఠ ప్రారంభ దినోత్సవము

మెహిదియార్ జంగ్ గారి ఉపన్యాసము

ఎండాకాలపు సెలవులైనతర్వాత తిరిగి ఉస్మానియా విద్యాపీఠమువారి ప్రారంభించబడ సందర్భమున జూలై ౧౧వతేది శనివారము ఉదయము అడ్డిగమెట్టులో ఉస్మానియా కళాశాలభవనములోని ఆదైన్ హాల్ ... రులును, ప్రొఫెసరులును, అంద ... మైరి. ఆసమయమున విద్యాశా ... ఉస్మానియా విద్యాపీఠముయొక్క ... లరుమనగు మెహిదీయార్ జంగ్ గా ... లకు కొన్ని హితోపదేశములను చేసిరి ... ద్యాపీఠముల ప్రధానోద్దేశము జ్ఞానప్రబ ... గాని విద్యార్థులను ప్రభుత్వోద్యోగములకు తయారుచేయుటకాదని వారుచెప్పిరి ఉస్మానియా విద్యాపీఠములో ఉర్దూలో పాండిత్యము ... తక్రితకంటె చాలఉన్నతస్థితికి వచ్చినదనిరి. విద్యార్థులు ఉస్మానియా పీఠములో ఇప్పుడుండు ఏర్పాట్లను సంపూర్ణముగ నుపయోగించుకొని వానివలన సంపూర్ణలాభమును పొందదగునని. పరీక్షలు విద్యయొక్క ముఖ్యోద్దేశము గానున్నను పరీక్షలందు మంచివిజయమును పొందదగునని విశేషముగ గ్రంథములనుచదివి జ్ఞానము సంపాదించదగునని. విద్యార్థులకును,ఉపాధ్యాయులకును సంబంధము ఎక్కువసన్నిహితమై యుండవలెనని. తుదకు మెకంజీగారిని మెచ్చుకొని త్వరలోవారు ఆరోగ్యమునుపొందుదురని ఆశించిరి.

ప్రోవైస్ ఛాన్సెలరులగు కాజిమహమ్మదు హుసేన్. యం,ఏ., యల్ యల్.బి.,గారు. మెహిదియార్ జంగుగారు చెప్పినప్రకారము జరుపగలమనుచు, విద్యాపీఠమువారు వ్యాయామవిషయమునందును శ్రద్ధవహించుచున్నట్లు, చెకపి యూనివర్సిటీ (టెయినింగు కోర్సు) యొక్క ఉద్దేశ్య మదియేనని.

ఈప్రారంభోత్సవమునకు స్త్రీల కళాశాల విద్యార్థినులుగూడ వచ్చియుండిరి.

ఉస్మానియా విద్యాపీఠ స్థలములో పరిశ్రమల ప్రదర్శనము

ఉస్మానియావిద్యాపీఠముయొక్క ఆర్థికసంఘముయొక్క యాజమాన్యమున నవిద్యాపీఠము యొక్క స్థలములో ఒక పరిశ్రమల ప్రదర్శనము త్వరలో ఏర్పరచబడనున్నది.

సంయుక్తపరగణాలలో వరదలవల్ల అపారమైన నష్టము

ఇండ్లుకూలుటవలన అనేకులు మరణించిరి

వందలకొలది గ్రామస్థులు యిండ్లులేక అల్లాడుచున్నారు

రైల్వేలైనులు చెడిపోయినవి

లక్నో జూలై ౧౩— ఈపరగణాలలో అనేకజిల్లాలనుండి వరదలు వర్తమానములు విశేషముగా వచ్చుచున్నవి ఇంతవరకు వచ్చినవార్తలనుబట్టి ౪౦౦ యిండ్లు కూలిపోయినట్లును, అనేకులు యిండ్లులేక అల్లాడుచున్నట్లును తెలియుచున్నది. అధికారులు వసతులు చూపించుచున్నారు, అనేకమంది యిబ్బందులు పడుచునేయున్నారు. రోగమందిజనులు కష్టపడుచున్నది తెలియుటకు వీలులేకుండా జనులు పలుదిక్కులకు వెళ్లుచున్నారు.

గోమతి నదియొక్క పొంగుదల

గోమతినది ఇంకా పొంగుచునేయున్నది. ఇంకా యెక్కువ పొంగునని ఊహించబడుచున్నది సితాపూరు మొదలగు పట్టణములనుండి విశేషముగా నున్నట్లు వర్తమానములు వచ్చుచున్నవి. యిదివరలో తెగిన గోమతినదికట్ట యింకవరకు బాగుచేయబడలేదు. వందలకొలది యిసుకబస్తాలుకదూరుపెట్టుకొని పోలీసువారు ఒకటిజాగ్రత్తగా కట్టను చూచుచున్నారు కాని ప్రాణహానిసముజరిగినట్లు కనపడుటలేదు గ్రామములునీటిప్రవాహములోనిండుట కొన్నిగ్రామములు హర్దోయిజిల్లాలో నీటిముణిగియున్నవి. ప్రజలురక్షణకొరకై పారిపోయినారు. కొన్నివందలు మట్టియిండ్లు కూలిపోయినవి.

రైల్వేబ్రిడ్జి ప్రమాదముగానుండుట

గ్లూనుండివచ్చినవార్తలవల్ల కొన్పుర-బంగాసెక్షనులోనున్న బిధునన్ వద్దనున్న రైల్వేబ్రిడ్జి ప్రమాదకరముగా నున్నదనియు, రాకపోకలు నాపుచేసిరనియు తెలియుచున్నది

ఆస్తి, ప్రాణములకు నష్టములు

గడచిన ౪౮ గంటలలోగలిగిన వర్షప్రవాహములవల్ల బరేలి, షాజహానుపూరు, పిలిభిత్ జిల్లాలలో చాలాద్రవ్యనష్టమున్ను, ప్రాణనష్టమున్ను కలిగినట్లు తెలియుచున్నది. బరేలిపట్టణములో సుమారు ౧౦౦ యిండ్లు కూలిపోయినవి ౧౦౧ యిండ్లు గోడలుపడి కూలుటకుసిద్ధముగానున్నవి. ముగ్గురుమనుష్యులు వకపిల్లవానితోసహా చాలాగాయములు తగిలిబ్రతికిరి. వకమోటారుగ్యారేజి కూలిపోయిఅందులోనున్న వకకారును పాడుచేసి నిద్రపోవుచున్న డ్రైవరును పూడ్చివేసినది.

పడవలు ప్రమాదమువల్ల ౧౪ మంది మనుష్యులు మరణించిరి

సంయుక్తరాష్ట్రములలో వరదలు పరిస్థితి ప్రతిగంటకు ప్రమాదకరమగుచున్నది. గోమతినదియొక్క రెండుదరులను వున్నగ్రామములు అనేకము పాడయిపోవుచున్నవి.

రక్షణకొరకై ఉపయోగింపబడుచుండిన పడవలలో వక పడవలోనున్న ౨౦ మందిలో ౧౪మంది మునిగిపోయిరి. తక్కినవారు యీదుకొనివచ్చిరి యింకొకపడవ వకి అలవల్ల ప్రవాహములో౽డిపోయినది అందులోనున్న నాలుగురి యేమైనదో తెలియదు. మూడవపడవ బహుప్రయాసమీద వడ్డుకుచేరినది.

మునిగిపోయి చనిపోయినవారిలో ౭ మంది పిల్లలు ౪గురు స్త్రీలు ౨రు పురుషులు కలరని వివరములు తెలిసినవి. ఫిరుదాదునగరు గ్రామములని తెలియుచున్నది. గోమతినది ౧౪ ౨౪ గంటలలో ౪ అంగుళములు పెరిగినది. యిది ౧౯౨౩ సంవత్సరపు వరదలకంటె ౪ అడుగులున్ను ౧౯౧౫ సంవత్సరపు వరదలకంటె ౨ అడుగులున్ను తక్కువగాయున్నది

లక్నో జిల్లా గ్రామస్థుల దురవస్థ

లక్నో జిల్లాలో గోమతి నదియొడ్డుననున్న అన్నిగ్రామములు యీ ప్రమాదములను పొందియున్నవి. యీగ్రామములలో ౯ గ్రామములలోనున్న జనులలో నూటికి ౧౦-౧౫ మంది తప్పతక్కినవారు యిండ్లులేక అల్లాడుచున్నారు యీదురదృష్టవంతులకు అన్నముగాని వస్త్రములుగాని నిలువనీడగాని లేదు.

లక్నో మునిసిపాలిటీవారు జట్టుకు రోడ్డుమీదనున్న ప్రవాహపీడితులకొరకు ౧౬ ౪౦౦౦ లు మంజూరుచేసిరి. వీరియిండ్ల మరమ్మతులకొరకు యేర్పాట్లుచేయుటకు వకబోర్డుకూడ నియమించిరి

లక్నో డిప్యూటి కమీషనరు పోలీసు సూపరింటెండెంటుగార్లు రిపేరువలన జాగ్రత్తగా చూస్తూయున్నారు. లక్నో బ్రిగేడు ఆఫీసువారి వద్దనుండి మునిసిపాలిటీవారు కొన్ని డేరాలను సంపాదించి పీడితులకు సహాయము చేయుచున్నారు. ఫైరుబ్రిగేడువారు నీరుపంపులతో వరదలతో నిండిపోయిన యిండ్లలోనుండి నీరును తీసివేయుచున్నారు.

యింకను ప్రవాహము తగ్గు సూచనలు లేవు

ఖరేలి, షాజహానుపూరు, పిలిభిత్ జిల్లాలనుండి ౧౨వతేదిన వచ్చిన వార్తలవల్ల రామగంగానది యింకను పొంగుచున్నట్లు తెలియుచున్నది. ప్రవాహము యింకా యెక్కువయి భూమిమీద ఆక్రమించియున్నది.

గోమతినది క్రమముగా పొంగుచున్నది జనులు చెట్లయొక్క విశ్రాంతి తీసుకొనుచున్నారు

లక్నో ౧౩జూలై.

గోమతినది ప్రవాహమువల్ల జరిగినప్రమాదములు చాలాఘోరముగా నున్నవి గోమతినది ప్రమాదపుసాయింటునుండి యింకొకఅంగుళములు యెక్కువపొంగినది. లక్నోపట్టణములో అరడజనుకుపైగా రోడ్లు మూసివేయబడినవి సుమారు ౭౦౦ యిండ్లవరకు కూలిపోయినవి ౧౦౦యిండ్లు ప్రమాదకరముగా నుండుటచే మునిసిపాలిటీవారు కూలగొట్టిరి. కొన్ని ప్రదేశములలో నీరు చాలా నిలకయున్నందున పడవలు అడుచున్నవి.

బరెలినివాసులు నిద్రయొకగకుండా రాత్రులు గడపుచున్నారు. యిండ్లు లెక్కలేకుండా కూలపోవుచున్నవి. ఆస్తిచాలాభాగము కొట్టుకొనిపోయినది. గ్రామస్థులు చెట్లమీద కాలము వెళ్లబుచ్చుచున్నారు.

మునిసిపాలిటీ అధికారులు, గవర్నమెంటు అధికారులు వారిశక్తికిమించిన సహాయము చేయుచున్నారు. స్కూల్లు పల్లెకుటీరములు వసతులుగా యిచ్చుచున్నారు. ప్రవాహపీడితులకు ఉచితముగా భోజనముపెట్టు యేర్పాట్లుకూడ కొన్ని చోటులలో చేయుచున్నారు.

హిట్లరు హత్యాయత్నము

మే ౨౪వ తేదీన హిట్లరుగారు తమ్మ [illegible] వాసమును [illegible] మోటారు [illegible] కుట్రదారులెవరో [illegible] పోవుచున్న పుడు మోటారు [illegible] యున్నవానిపై సంగ్లు [illegible]



రు నడుపుచున్నవానిపై [illegible] ముందిచెను మోటారు [illegible] ను, అదృష్టవశముచ, ఆనాడు మోటారునడుపుచున్న హిట్లరుగారే ప్రక్కనుండి చనిపోయినవాడు వారివెనుకను [illegible] అతనికి [illegible] నటనగొరవముగ అంత్యక్రియలు జరుపబడెను

ఫ్రాన్సులో భారతస్వాతంత్ర్య ప్రబోధసంఘము

ఇపుడు ఇతరదేశములలో భారతదేశము స్వయం పరిపాలనకు అర్హతలేనిదని అభిప్రాయము వ్యాపించునట్లు కొందరు ప్రచారము చేయుచున్నారు. ఫ్రాన్సులో నట్టిప్రచారమును ఖండించి, ఇండియాదేశమునుగూర్చిన దురభిప్రాయములను భేదించి సత్యమును వ్యాపింపచేయుటకై విభిన్నరాజకీయాభిప్రాయములుగల ౭ కగ్రాఫెంచి రచయితలసంఘము స్థాపించబడినట్లు "వరల్డుఈవెన్సు" అను పత్రికవలన తెలియుచున్నది ఈక్రొత్త ఉద్యమమునకు నాయకులు సుప్రసిద్ధులైన ఇద్దరు ఫ్రెంచి పండితులు, మాన్సియర్ మెకొస్సమరియు మాన్సియర్ ఆన్ద్రిజిడే అనువారలు. ఫ్రాన్సులో రాజకీయముతెలిసిన హక్కులుగలిగి యుండదగినవారికి అందమన సంపూర్ణ స్వాతంత్ర్యము సంపాదించుటకై ఈసంఘము యత్నించును

ఇతరదేశములలో ఇండియా ప్రతిష్ఠకు ప్రతికూలమైన ప్రచారము జరుగుచున్నదనుటకు ఎన్నియో నిదర్శనములు కనపడియున్నవి ఇపుడొకటి ఇటీవల దానివి చూపెదము, ఇండియాలో సైనికోద్యోగిగా పండిపోయిన సర్ జార్జిమెక్మన్ అనువారు "ఇండియన్ స్టేట్స్ అండ్ ప్రిన్సెస్" అనుప్రసక్తము నిటీవలనే ప్రకటించినారు వారాపుస్తకములో భారతీయులిపుడు స్వాతంత్ర్య సంపాదనకై చేయుచున్నయత్నములు కన్నటివి వట్టిరాజద్రోహబుద్ధి విలాసములుగా వర్ణించినాడు, ఆపుస్తకముపై చగువు సదేశీయుల కండకకిని భారతీయుల [illegible] ఈపుస్తకమును "రివ్యూస్ న్యూస్" అనుపత్రికలో విమర్శించుచు బ్రిటిషు పార్లమెంటులో లేబరుపార్టీ సభ్యుడగు మేజర్ అట్లీగారు ఇట్లు వ్రాయుచున్నారు "ఇండియాలో చాలఏండ్లు సైనికుడుగా నున్నంతమాత్రాన ఎవడుగాని తాను నివసించిన దేశమునుగురించి విలువగలవిషయములను వ్రాయుటకు అర్హుడుకాజాలడు. ......అతనికి [పైజెప్పిన గ్రంథకర్త] రష్యాజ్వరము [అనగా రష్యాలోవలె సామ్యవాదుల అల్లరితత్వమువలననిభయము] అపరిమితముగా పట్టినది."

జాతిసమితి మహాసభ యొక్క బూటకము

[illegible]

[illegible] యొక్క

[illegible] జాతిసమితి మహాసభ [illegible] అబిసీనియా [illegible] ప్రపంచములో యుద్ధ [illegible] ఇట్టిబూటకపువర్తనలో, దేశ [illegible] సర్వేసుకలదు [illegible] బయలుడిచేయుటకై అబిసీనియా [illegible] జాతిసమితి [illegible] అబిసీనియా రాజ్యమును ఇటలీకి [illegible] అబిసీనియా [illegible] ౧౦౦ ౬౦౦౦ [illegible] సూచించిరి, కాని బ్రిటను ఫ్రాన్సులు ఇటలీదేశముతో [illegible] దేనినిగాని అంగీకరించక పోవుటయే [illegible], అబిసీనియాపై అన్యాయముగా యుద్ధమునకు [illegible] ఇటలీపై ప్రయోగించిన [illegible] మును రదుచేయుటకు తీర్మానించిరి ఇపుడు అన్ని దేశములును ఇటలీకై [illegible] యున్నవి.

* * * *

ఈవారప్రారంభములో ఆస్ట్రియాను జర్మనీకిని రహస్యముగా నొకఒడంబడిక జరిగినది అది వెల్లడియైనది. బ్రిటను ఫ్రాన్సు యున్నగు దేశములు ఈ ఒడంబడికవల్ల మంచిఫలము ప్పరాదన్నదని విచారపడుచుండ, ఇటలీదేశము మాత్రము సంతోషించుచున్నది.

బ్రిటను సైన్యాభివృద్ధి

లండన్, జూలై:—

నేడు ప్రకటింపబడిన పార్లమెంటరీ అయ[illegible] అంచనాలు [illegible] ౧౦౫౯౦౧౦ పౌనులు, సైన్యమునకు ౯౬౦౦౦౬౦ పౌనులు విమానదళమునకు ౧౧౪౦౦౦౦౦,అర్జెన్సు కర్మాగారములకు ౨౯౩౦౦౦ పౌనులు ఒసంగబడును.

సైన్యపు అంచనాలయందు సరిలక్షల పౌనుల యంత్రోపానుగిరికి ౨౫లక్షలుయుద్ధపౌనుగిరికి ప్రత్యేకింపబడినది.

అబిసీనియా యుద్ధమువల్ల నష్టము

ఇప్పటి అబిసీనియా ఇటలీ యుద్ధమువలన యుద్ధకార్యాలయమునకు ౧౫౦౦౦౦ నష్టము వచ్చినది.

విమానదళము అంచనాలయందు ౯౧లక్షలు విమానములకు స్టోర్సుకు వినియోగింపబడును, ౧౫లక్షలు ఆయుధములు మందుగుండుకు ౨౦లక్షలు భూములు భవనములకు వినియోగింపబడును.

దేశమునకు పనికిమాలిన సన్న్యాసులు

వీరి భిక్షలకుమాత్రము కోట్లకొలది ఖర్చు

జస్టిస్ భగవాన్ దాసుగారి అభిప్రాయము

దేశములో ప్రతిపట్టణమందును శాశ్వతము లైన పారిశ్రామిక ప్రదర్శనశాలలను స్థాపించ వలసిన అవసరమునుగూర్చి "ఇండస్ట్రియల్ ఇండియా" (పారిశ్రామిక భారతదేశము) అను పత్రికలో డాక్టర్ భగవాన్ దాసుగారు ఒకవ్యాసము వ్రాయుచు, మధ్య సందర్భవశాత్తుగ నిట్లు వ్రాసిరి.

"ప్రతిసంవత్సరమును అన్న వస్త్రదానముల కై కోట్లకొలది రూపాయలను వ్యయము చేయుచు దేశమున కెందుకును కొఱగాని సన్న్యాసుల యొక్కయు భిచ్చగాండ్ర యొక్కయు సంఖ్యను వృద్ధిచేయుచున్నాము. ప్రతిసంవత్సరము లక్షలకొలది రూపాయల వ్యయము చేసి పెద్దపెద్ద పట్టణములలో దేవళములను మసీదులను నిర్మించుచున్నాము; ఇవి మనకేమాత్రము గాని అవసరములు కొనుండుట యేగాక, మతకలహములకు ఆకరములని చుచున్నవి.

"ఆద్రవ్యములో కొద్దిభాగమునైనను అట్టి శాశ్వతప్రదర్శనశాలలను నిర్మించినచో, వాటిలో ప్రదర్శనలు కొద్దికాలముగతో తమవస్తువులను జనులకు ప్రదర్శించుకొందురుగదా! వీనికై ద్రవ్యమునిచ్చినవారలకు జమైన పుణ్యము లభించునుగదా!, ఎట్లనవ్వ త్రిని (౼తుకుచెరువు) ప్రవాతమే నిజమైనదేవళ ఆ ప్రదర్శనశాలల నిర్మాణమునకు విరాళముల నిచ్చినవారలు నిజమైన దేవాలయములను కట్టించినవారలు. ఈప్రదర్శనముల చే దేశములో వాణిజ్యము వృద్ధినొందు అందరికిని వృత్తులేర్పడును."

పాట్నా విద్యాపీఠములో సైనికవిద్య

కలకత్తా విశ్వవిద్యాలయమువారు సైనికవిద్య నేర్పాటుజేయుట జూచి పాట్నా విశ్వవిద్యాపీఠముయొక్క రాబోవు సెనేటుసభలో సైనికవిద్య నేర్పాటు చేయవలెననెడి ఒకతీర్మానము ను ప్రతిపాదించనున్నారు.

ప్రధానోపాధ్యాయుడు హత్యచేయబడుట

ఇది విద్యార్థులపనియే అని అనుమానము

గుంటూరుజిల్లాలో చేరిన కొల్లూరుబోర్డు హైస్కూలు ప్రధానోపాధ్యాయులగు కందాళ హనుమంతరావు, యం. ఏ. గారు జూలై వ తేది రాత్రి ౧౧ గంటలవేళ బైటికి వెళ్లియుండగా అచట నెవరో వారిని చాకుతో పొడిచిరట. ఆరాత్రి ౧౧ గంటలకే వారు మరణించిరి. తమను అమ్మాయిలలో చేర్చుకొనలేదను కోపముచే నలుగురు విద్యార్థులు సమయముకనిపెట్టి ఈదారుణకృత్యము చేసిరని అనుమానము. పోలీసువారు హంతకులకై వెదకుచున్నారు.

హనుమంతరావుగారు పూర్వము కొంతకాలము ఆంధ్రపత్రిక సహాయ సంపాదకులుగ పనిచేసియుండిరి. వీరు వైష్ణవులు.

హిందూ ఆశ్రమానికి మహమ్మదీయుని భూదానము

నాగపూరులో ఒకహిందూ ఆశ్రమమును స్థాపించుటకై ౧౬ కోట్లాల విస్తీర్ణముగలభూమిని మిష్ణపూరులో నొక భూస్వామియగు మాల్వి అబ్దుల్ అజీజ్ ఖాన్ గారు దానము చేసిరి. దానపత్రములో ఆ ఆశ్రమమందు హనుమాన్ బాబా మున్నగుదేవతల విగ్రహములను స్థాపించగోరిరి.

వల్లభాయి పటేలుగారి ఆంధ్రదేశ సంచారము

పెదపాడు నివాసులు జి. చినకనకయ్యగారి విరాళముతో కొత్తదినములలో ఏలూరులో కట్టబోవు పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసుభవనమునకు శంఖుస్థాపన చేయుటకై జిల్లాకాంగ్రెసు సంఘకార్యదర్శియగు మాగంటి బాపినీడు గారు అఖిలభారతకాంగ్రెసు పార్లమెంటరీబోర్డుఅధ్యక్షులైన సర్దారు వల్లభాయి పటేలుగారిని ప్రార్థించిరి. పటేలుగారు దానికి అంగీకరించుచు, తాను కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు కార్యక్రమ ప్రచారముకొరకు ఆగస్టు మాసములో ఆంధ్రదేశమునకు రాదలచినట్లును, అప్పుడు అభవనమునకు శంఖుస్థాపన చేయగలననియు ఉత్తరము వ్రాసిరి.

కాంగ్రెసు స్థాయిసంఘ సమావేశము దినములు

రానున్న ఆగస్టు నెల ౨౦, ౨౧ వ తేదులలో కాంగ్రెసు కార్యనిర్వాహకసంఘమున్ను, ౨౨, ౨౩ తేదులలో కాంగ్రెసుస్థాయిసంఘమున్ను బొంబాయిలో సమావేశమయ్యెదరని కాంగ్రెసు స్థాయిసంఘ కార్యదర్శిగారు ప్రకటించిరి.

ఆబిసీనియాచక్రవర్తి ఫిలింనటుడుకానున్నాడు

అబిసీనియా చక్రవర్తిగారి జీవితమును ఫిలిం తీసుకొనుటకు "మార్క్సు ప్రొడక్షను" ఫిల్ము వారు కోరినందున చక్రవర్తిగారు నటించుటకు వారితో మాటలు జరుగుచున్నవని తెలియుచున్నది.

౮॥ అడుగుల పొడుగు మనిషి

౮ అడుగుల ౯ అంగుళముల వాపదిరోజులనుండి బెజవాడ వీధులలో దు తిరుగుచున్నాడట. ఎవరు ఏమిఅడి. త్తుత్తరముగాని, సంజ్ఞగాని యివ్వనీ, మూగవాడని భావించుచున్నారు.

ఇప్పుడు రష్యాలోనున్న వారలలో కెల్ల వృద్ధుడు జపారాకుర్మాట్ అను నతడు. అతడు మాస్కోనగరములో సోవియట్ సైంటిఫిక్ కమిటీ నిర్ణయించినది. అతనికిపుడు ౧౫౬ ఏండ్లట. ఇంతకాలమునకుగాను అతనికి ఒకసారి మాత్రము జ్వరముపడెను. వచ్చినట్లు అతని మనుమరాలు చెప్పుచున్నది. అంతకుముందెన్న డుగాని అతనికేరోగమునురాక [illegible] రోగము వచ్చుటచే అతనిడునిస్సచే అతనిజాత కముచూచుటకై వచ్చినఒక పెద్దమనిషి కలిసి కొనుటకు నిరాకరించెనని ఆపెద్దమనిషి రిచర్డ్ హాలీబర్టన్ అను ప్రసిద్ధలోకసంచారి "అవ రస్సీ" అను పుస్తకములో ప్రకటించబడిన ఒకవ్యా సములో వ్రాసినాడు. రిచర్డు అతాదికవృద్ధుని కలిసికొని కనుగొనిన విశేషములను అపత్రిక నుండి గ్రహించి ఇటు వ్రాయుచున్నాము.

జపారా చిన్నమనిషి, ౫౫ అడుగుల అరు అంగుళములకంటె ఎక్కువ ఎత్తుండడు. అతని నివాసగ్రామమగు అబ్ ఖాసియాలో ఎవడుగాని అయిదడుగులకంటె ఎక్కువ ఎత్తైన మనిషి లేడు. అంతకంటె ఎంత ఎక్కువ పెరుగుచుందురో, వారలఆయుస్సు తగ్గుచుండుట అచటి అనుభవము. అతని ముఖవిలాసములు చూచినచో బ్రిటనుదేశములో నెవరుగాని అతనికి ౫౫ లేక ౬౦ ఏండ్లకంటె ఎక్కువ వయస్సు ఉండునని అనుకొనలేరు.

అతనికి చూపుమాత్రము ఇంకను చెక్కుచె దరకయున్నది. ఇకవినబడుటకు మామూలు గొంతును కొంచెము ఎత్తిన చాలును. అతనిపం డ్లు కగముదిట్టముగా నున్నవి.

అతని జీవితచర్య

అతడు చిన్నప్పుడు నల్లసముద్రము (బ్లాక్ సీ) తీరప్రశస్తమైన ప్రదేశములలో మేకలమందలను మేపుచు, ఎండాకాలములోను చలికాలము లోనుకూడ విశాలమైన బయలులోనే ఒకమేక బొచ్చు కప్పుగల గుడిసెలో నుండెడివాడు. అతని యాహారము చాలవరకు మేకమాంసము.

అతడు క్రీ. శ॥ ౧౮౨౭లో పెండ్లిచేసికొ నెను. అతనికపుడు 33 ఏండ్లు, అతనిభార్యకు ౧౬ ఏండ్లు. ఆమె ౧౮ మంది బిడ్డలనుకని [illegible] టికొన్ని ౧౮౫౦లో జరిగెను. ఆ [illegible] జపారాకు ౭౭ ఏండ్లు, అతనిభా [illegible] వరకున్నతికి, చనిపోయెను. తర్వా [illegible] వరకు అతడు విధురుడై యుండె [illegible] నిక నున్నలఎదుటనే అతనిబిడ్డలు ౬౫ వయస్సువరకు పెరిగి, ఒకరితర్వాత నొక రుద్దులై మరణించిరి

ఏండ్ల

పితృపితామహుడు

మొదటిభార్య చాలముసలిది కాగా జపా రా మరకొందరు స్త్రీలవలన మరి ౧౦ మందిబిడ్డ లను గాంచెను. అతని 3౮వబిడ్డ (అదేకడపటి సంతతి ౧౮౭౮లో కలిగెను. అప్పుడు జపా రాకు ౧౦౦ ఏండ్లు

అనేకమార్పులను చూచినవాడు

జపారాకంటె ముందు అనేకసుగైర [illegible] త్ర ప్రసిద్ధములగు మార్పులు సంభవించినవి [illegible] ష్యాలో జారుయొక్క నిరంకుశ పరిపాలనఅం తమొందించబడుటయు, ధనికులగు వ్యక్తుల ఆ స్తులన్నిటిని ప్రభుత్వవశముచేసి, సామ్యవాద సిద్ధాంతమును నెలకొల్పిన బోల్షివిజము జయ పతాకము స్థాపించబడుటయు అతడు కండ్లా రచూచినవాడు. ఆకాలములో వ్యక్తులకు ఆస్తు లు ఉండరాదని బోల్షివిక్కులు ఆస్తుల స్వాక్ మించుచుండిన రోజులలో మన జపారా నూ తే డ్లనాటి కత్తియొకటి పట్టుకొని ఆక్రొత్త సి ద్ధాంతవాదులతో పోరాడినాడు. కాని ఎక్కు వ పోరాటము అవసరము లేకనే బోల్షివిక్కులు అతనిపై దయదలచి అతనిభూమిని అతనికే ఉంచిరి.

ఒక విచిత్రగాథ

ఈ సంగర్భమున ఒక విచిత్రకథను [illegible] చెప్పుకొనుచున్నారు. [illegible] బోల్షివిక్కులకును [illegible] వర్గము ఒకరినొకరు చంపుచున్న కాలములో [illegible] జపారా [illegible] కొంతకాలము [illegible] బోల్షివిక్కుల [illegible] బోల్షివిక్కులు వారల [illegible] సైనికులను [illegible] ౧౧౫, ౧౧౦, ౧౦౫ ఏండ్ల వయస్సుగలవారలు [illegible] కాలపువారి [illegible] బోల్షివిక్కుల నాయకునికి [illegible] పోయెను. అందుచే [illegible] చూడగా అతృప్తిగలు [illegible] [illegible] బోల్షివిక్కులను [illegible] బోల్షివిక్కు [illegible] దాయుక్తిని [illegible] అందుకై బోల్షివిక్కు [illegible] యసుకు [illegible]

యున్నములను [illegible] [illegible] వినయము [illegible] లాలించిరి. [illegible] బోల్షివిక్కులు [illegible] వారలలో [illegible] కూడా.

అవిసెనాలతో లేక మిస్సులు చేయుట

[illegible] స్త్రీ [illegible] అంధులలో [illegible] నుండి [illegible] ఈఅవిసెనాలి [illegible] యూగించవచ్చునని [illegible] కాలము నుండి [illegible] భారతదేశమునకు [illegible]

తుపాకిగుండ్ల గాయముల మాన్పు ఔషధి

[illegible] దేశములో క్వాంగ్ రాజధానిగా [illegible] హాంగ్ [illegible] ఒక [illegible] జపానుపైన, [illegible] గాయములను [illegible] గాయములను మాన్పించుటకై [illegible]

రైతుల లబలబలు

జమీందారు నాగటికడ్డముగా రైతు స్త్రీలు పండుకొనుట

గంజాము సమీపమున తెకాలి జమీందారీలో సోంపాయను గ్రామమున రైతులు జమీందారు నుండి భూములు కవులు కు పుచ్చుకొని సేద్యము చేయుచుండువారు. కాని ఈ సంవత్సరము జమీందారుగారు రైతుల స్వాధీనములోని భూములను వేలము వేయించి స్వయముగా సాగుచేయించ వలెను. కాని రైతులు అందుకు అడ్డగించినందున జమీందారు మిలిటరీ, పోలీసు సహాయమున భూమి దున్నబోవగా రైతుల స్త్రీలు కొందరు అడ్డముగా నాగళ్లకు అడ్డముగా పండుకొనిరట.

సాక్షిగా వేసికొనబడిన న్యాయాధికారియే దావా కొట్టివేయుట

వెంకటగిరి రాజాగారి యిలాకా గిర్దావరు (కిలిమిలి వెంకటసుబ్బయ్య) సుబ్బయ్య మాదిగ రైతు యింటిలో ప్రవేశించి లోపల ఉండిన కొంత ధాన్యము, కొంత రొక్కము తీసుకొనెను. తర్వాత మాదిగవానికి తెలిసి అపుడు అక్కడ ఉన్న న్యాయాధికారికి తెల్పెను. వారును పోలీసువారికి చెప్పుకొనవలసినదని పోలీసువారికి వ్రాయగా, వారలు అంతయు అబద్ధమనుచు, మాదిగవానిని మేజిస్ట్రేటువద్ద దావా చేయవలసినదని నోటీసు యిచ్చిరి. వాడు స్థానిక న్యాయస్థానమున దావా దాఖలు చేసెను. దీనికి సాక్షిగా ఆ మేజిస్ట్రేటుకే చెప్పెను. మేజిస్ట్రేటు తాను సాక్షికోవలసివచ్చినను, పైవారికి కేసు పంపక తామే కొట్టివేసిరని జమీందారీ రైతులో వ్రాయబడినది.

చాకిరి ఇనాములలో మూడుపాళ్లకు పైగా జమీందారు వశమగుట

కంపలగూడెం జమీందారుగారు చాకలి యినాములు మూడుపాళ్లకుపైగా తానే వశపరచుకొనిరని “జమీందారీ రైతు” లో ఒక విశేషముద్రింపబడియున్నది.

కంట్రాక్టులన్నీ రాజులకే

బొబ్బిలి జిల్లాబోర్డు రోడ్డు కంట్రాక్టులు చాలావరకు రాజాగారికిన్ని, ప్రెసిడెంటుగారికిన్ని, బంధువులయిన వారికిని యిచ్చియున్నారు. యింక ఉద్యోగముల సంగతి, మెంబర్ల సోదరులు, బంధువులకు కొన్ని, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కొన్ని వోట్లను రాబట్టే ఉద్దేశ్యముతో కొన్ని యిచ్చియున్నారు. ఈ సంగతులు తెలుసుకొని రైతులు కొంతమట్టుకు అసంతృప్తి చెందుచున్నారు.

కలెక్టరు మైన భూమిపన్ను వసూలు అధికారికి గొప్ప గౌరవము

మధ్యరాష్ట్రములో నిమార్ జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి ఆ జిల్లాలో గ్రామములన్నియు తిరిగి అక్కడి రైతుల పరిస్థితులను సంపూర్ణముగ విచారణచేసి కనుగొని నివేదికను వ్రాసినారు. ఆనివేదికలో రైతుల లబలబలు చాలఘోరముగనున్నట్లు చెప్పబడినది. సోనాగ్ పూర్ తహశీలులో రూ ౧౭.౦౦ లకు కొరకు బాకీలను వసూలు చేయుటకై తహశీలుదారు వ్యవసాయకుల పశువులను వేలము వేయించిరి. అవి అన్నియు సేద్యమునకు పనికివచ్చునవి. పాలిచ్చు జీవులున్నై యున్నవి. ఈ ప్రకారము లక్షలాది ఋణములను రాబట్టిన తహశీల్దారు పన్ను వసూలు చేయుటలో చాల సమర్థుడని నిమార్ జిల్లా ప్రధానస్థానమునకు మార్చబడెను.

ఈసారి బడ్జెటులో పోయిన సంవత్సరముకంటె రూ ౧౫ లక్షల ఆదాయము హెచ్చునని అంచనా వేయబడి యుండుటచే, ప్రభుత్వమువారు ఉత్తర ప్రాంతపు జిల్లాలలో ఎక్కువ వసూళ్లకై ఆశించుచున్నారు. వసూలు కావలసిన పన్నులో ఒక్క పైసాయైనను తగ్గించవద్దని జిల్లా కలెక్టర్లు క్రిందివారలకు ఆజ్ఞలను పంపించియున్నారట.

జోధ్పూరు దర్బారు పౌర స్వాతంత్ర్య రక్షణ సంఘమును నిషేధించుట

జోధ్పూరు దర్బారు పౌరస్వాతంత్ర్య రక్షణసంఘము యొక్క అధికారులను బహిష్కరించిన సమాచారమును పండిత జవహర్లాలుగారికి తెలియపరచగా, వారిట్లనిరి: “జోధ్పూరు దర్బారు మెలకువతో నుండి, మరియొకపని చేసి నందుకు మెచ్చుకొనదగును”

గ్రాజుయేట్ల నిరుద్యోగ నిర్మూలనకై మద్రాసు ప్రభుత్వమువారి యత్నములు

మద్రాసు ప్రభుత్వమువారు తమ రాష్ట్రములో గ్రాజుయేట్ల నిరుద్యోగ నిర్మూలనకై యత్నించదలచి ముందుగా ఎంతమంది గ్రాజుయేట్లు నిరుద్యోగులుగ నున్నారో తెలిసుకొనుటకు యత్నించుచున్నారు. మద్రాసు రాష్ట్రములో మూడు విశ్వకళాపరిషత్తులు గలవు. ఒకటి మదరాసు విశ్వకళాపరిషత్తు, రెండవది ఆంధ్ర విశ్వకళాపరిషత్తు, మూడవది అన్నామలై విశ్వకళాపరిషత్తు. ఈమూడు పరిషత్తులచే జరుపబడు సాహిత్యశాస్త్రము, న్యాయశాస్త్రము, సైన్సు, యింజనీరింగు, వైద్యము, వీటి సంబంధములైన డిగ్రీ పరీక్షలయందు కృతార్థులైనవారును వార్తాశాస్త్రము (అనగా డబ్బును గురించిన శాస్త్రము)లోను, యూరపీయ భాషలలోను డిగ్రీలుగలవారును—ఇప్పుడు నిరుద్యోగులైయున్నవారలు మదరాసు ప్రభుత్వపు సెక్రటరీ కమిషనర్ గారికి ౩౦ సెప్టెంబరు ౧౯౩౬ లోగా తమ పేరు డిగ్రీ, తమకా డిగ్రీవచ్చిన తేది, తమపూర్తి విలాసము, ఇదివరకు తాము చేసిన ఉద్యోగమేదైనను ఉన్నచో దానిపేరు, తామెట్టి ఉద్యోగము కోరుచున్నారో అది—ఈవరములన్నిటిని తెలుపుకొనవలసినట్లు కోరబడుచున్నారు. పైన చెప్పబడిన మూడు విశ్వకళా పరిషత్తులవారును తమతమ పట్టభద్రులకు ఉద్యోగములు సంపాదించుటకై ఉద్యోగప్రధాన కార్యాలయము లను (యంప్లాయిమెంటు బ్యూరోలను) స్థాపించి...

“జవహర్లాలు సందేశము” ఫిలిం నిషేధించబడుట

సోషలిస్టు సంఘకార్యదర్శియగు యం. ఆర్. మసానిగారిచే తయారుచేయబడిన పండిత్ జవహర్లాలుగారి సందేశమును ౬౦౦ అడుగులు పొడవుగల ఫిలిం ద్వారా ... ఫిల్ము సెన్సారు బోర్డువారు తమ యనుమతిలేనిదే ఫిల్ము నడుపరాదని ... జారీ చేసినారు. బొంబాయి ఫిల్ము సెన్సారుబోర్డు కూడ సెన్సారుచేయ నిరాకరించిరని తెలియుచున్నది.

ఒక్క ఉద్యోగానికి ౩౫౦౦ మంది పోటీ

ఆసెంబ్లీ హాల్ అండర్ వార్డు సీనియరు అసిస్టెంటు స్థానము రు. ౭౦ లు మొదలు రు. ౨౦౦ ల వరకు గ్రేడు కలది ఖాళీయైనట్లు తెలియగా అపద్ధికై జారైన ... నాటికి ౩౫౦౦ దరఖాస్తులు వచ్చినట్లు తెలియుచున్నది.

గ్రహణ ఫలితములు

పూర్వము గ్రహణములు దుష్పలితములనిచ్చునని తలచబడుచుండెడివి. ఇప్పుడు ప్రకృతిపరిశోధకులు గ్రహణ కాలములో ప్రారంభమగు మేఘములు ఆదర్శములలో మహోన్నతముతో నుండునని కనుగొనినారు. కాని ౧౯౩౬ జూన్ ౧౯ నాడు ౫ గంటల కాలము ఉండిన గ్రహణసమయములో, మిట్టమధ్యాహ్నము వేళ, కీలిస్పైనకీవిలో పక్షులవగా గావించినవారలు ... చెట్లపైకులు రాత్రివేళలోవలె ముడుచుకొనెననియు, మరుపడెననియు, పక్షులన్నియు తమ గూళ్ళకు చేరుకొనెననియు చెప్పియున్నారు. అగ్లేయమున్న శ్వేతమానములో జరిగిన సూర్యచంద్ర గ్రహణసమయమునకును, ఆషాఢ మాసములో జరిగిన చంద్రగ్రహణ సమయమునకును నానాదేశముల సైంటిస్టులు గ్రహణములు బాగుగా కనపడుచోట్లకుపోయి గ్రహణము పట్టినప్పుడు ... చాలజాగ్రత్తగా పరిశీలించిరట ... రేడియో తరంగములపై ఎట్టిపనిగనో గమనించి తద్వారా గ్రహణములవలన ఎట్టి ఫలితములు కలుగునో గమనించుటకై యత్నించిరట. కాని ఏమియు తేలలేదు. సూర్యగ్రహణము మన భారతదేశములో సరిగా కనపడదనియు, జపానులోనైనచో సరిగా కనపడుననియు తలచి మన భారతదేశ ప్రభుత్వము కొందరు సైంటిస్టులను జపానుకు పంపిన సంగతి తెలిసినదే.

స్త్రీలవలన మరియొక ప్రయోజనము

సైంటిస్టుల పరిశోధన ఫలితము

స్త్రీలమీదను, బిడ్డలమీదను, ఎత్తులనుండు విమానములనుండి బాంబులు వేయువలసివచ్చినచో, దానికి స్త్రీలు ఎక్కువగా తగియుందురు. అని ఇప్పుడిప్పుడే రష్యాదేశపు సైంటిస్టులు సిద్ధాంతము చేసినారు. విమానములలో చాల ఎత్తుకు ఎగురుటకు పురుషులకంటె స్త్రీలు ఎక్కువ తగియుందురట. ఏలనన, పురుషులకంటె స్త్రీలకు నరపటుత్వము, జాగ్రత్త ఎక్కువట. ఇక మీదట యుద్ధములే తటస్థించినచో విమానములు క్రిందనుండి దూరపు రెటల [దూరమునకు ప్రసరించు శబ్దములు గల దూలములు] నుండియు, తుపాకులనుండియు తప్పించుకొనుటకై చాల ఎత్తున తిరుగగలవు. అంత ఎత్తున తిరుగు విమానములలో కదులుచుండినచో వ్యవహారము నడుపుటకు స్త్రీలు సరిపోవుదురు. సైంటిస్టులు పరీక్షించగా వారికిట్లు కనుపించినదట ఎంత ఎత్తున ఎగురుచున్నను విమానము నడుపుచున్నను నేర్పుగొనవలెను కూడ స్త్రీలు ఎంతో చురుకుగనుందురు, జాగ్రత్తగా ప్రవర్తించియుండిరట.

ఆంధ్ర వేరుపురుగు

రాయణగారి అభిప్రాయము

నెల్లూరు, జూలై ౮ —

బ్రహ్మపురి సాహిత్యసమితి యాజమాన్యమున నెల్లూరు పురమందిరమునందు నిన్నటిదినము సాయంత్రం ప్రసిద్ధాంధ్రకవులైన విశ్వనాథ సత్యనారాయణ యం ఏ గారు నవీనాంధ్రసారస్వతమునుగూర్చి ఉపన్యసించిరి పౌర ప్రముఖులనేకులు సభకువిచ్చేసి యుండిరి సత్యనారాయణగారు ఉపన్యాసమును ప్రారంభించుచు కవి నాంధ్ర సారస్వతమును సుమారు ఏబదిసంవత్సరములక్రిందట ఆనగా పాశ్చాత్యవిద్య ఈదేశములో నాటుకొన్నప్పటి నుండియు ఆరంభమైనదని చెప్పిరి దేశము పరాక్రాంతమగుటచేతను దేశభాషలకు ప్రాముఖ్యత తగ్గిపోవుటచేతను రాజవిద్యయు, రాజభాషయు వేరగుటచేతను సంస్కృత విద్వాంసులు వేద వేదాంగవేదులు లోకమున కొరగానివారైరి విద్యావంతులకు ఆంగ్లభాషా వ్యాసంగమువలన స్వభాషయందు అజ్ఞానమేగాక అనాదరణకూడ హెచ్చిపోయెను కాన ఆంగ్లవిద్యనుచేర్చిన ఆంధ్రులకు షేక్స్పియరు మున్నగు ఆంగ్లమహాకవులయందు అభిమానము అభిరుచి కలిగినందున అట్టిఆంగ్ల కావ్యములను తెలుగులోనికి అనువదించవలెనను కుతూహలముపుట్టెను కాని ఆంగ్లపద్ధతి ననుసరించుటలో ఆంధ్రులు బహిర్లక్షణములను తెచ్చుకొనిరేకాని వాని అంతస్తత్త్వమును స్వరచనలందు నిబంధింప జాలరైరి దేశమునందు ఏర్పడియున్న విద్యావిధానమువలన సారస్వతముకూడ ఈకాలమున తెలుగువారి ... భిరుచులు విపరీతవిధముగ ప్రవర్తిల్లెను శబ్దస్వరూపముగాని, అర్థము గాని ... టకు విద్యార్థులకు అవకాశములేదు ... అట్టిజ్ఞానముండవలసిన అక్కర ... ని ఒకవాదము బయలుదేరినది ఇష్టము ... నచొప్పున వ్రాయుట పరిపాటియైనది ... రచనము జనగ్రాహ్యము కావలెనన్నచో దానికి ఉపస్థితమైనటువంటి అర్థము, రూపము, పాటించుట అవసరము ప్రకృతము ఆంధ్రమున క్రొత్తగాఏర్పడిన సారస్వతమార్గములు మూడు నవలఖండకావ్యము, చిన్నకథ పాశ్చాత్యులు నవలలరచించుటలో మహాప్రతిభులు రష్యా, ఫ్రాంసుదేశము లందు నవలలు మహోన్నత దశకువచ్చినవి టాల్స్టాయి, జావిస్కి, విక్టర్ హ్యూగో మున్నగువారందరుకూడ ఏకోవాక్యమతసిద్ధాంతము ననుసరించి ఆవరస్సున నిడుకొనియే తమనవలలు రచించియున్నారు పాశ్చాత్యనవలలు ననుసరించియే తెలుగుదేశమున తెలుగులోకూడ నవలలు చాలపుట్టినవి కాని ఎక్కువ ఆకృతి లేదు దీనికికారణము ... ప్రభావాలి ఈదేశమునపుట్టక పోవుటయే ఖండకావ్యములను మాత్రము ఆంధ్రులు వాలవరకు కృతార్థులైరని చెప్పవచ్చును నూతన భావములకు కొదువలేదు "స్వాతంత్ర్య రథము" అనుపద్యము స్వతంత్రభావమున కుదాహరణము ప్రాతభావములకు మరొకవిధ కల్పన మాత్రరూపము నిచ్చియున్నారు "అభిసారిక" అట్టిది మరిచిన్నకథలు చూచినయెడల పాశ్చాత్యులచేతిలో అదిమహాశిల్పమని చెప్పవలెను తెనుగునఉత్తమకథలని చెప్పదగినవి వేళ్లమీద లెక్కించవచ్చును నవీనాంధ్ర సారస్వతములో మిక్కిలి గణింపదగినది ఖండకావ్యము దీనికిని వేరుపురుగుగా భావకవిత్వ మొదట పుట్టియున్నది అర్థము స్పష్టముగాక శబ్దము సుష్ఠుగాక ఏదోయొక విధముగ చెప్పకొంపుగ ఈ భావకవనము నడచుచున్నది దీనికికారణము తెలుగువారు భాషలో పాండిత్యాధికారము సంపాదింపకపోవుట. అందుకు అవసరములేదు ప్రకృత విద్యావిధానమున తగిన అవకాశము లేదు నేటికి తెనుగు సారస్వతము స్థితిఇట్లున్నది ముమ్మందు ఏట్లుండునో ఎవరుచెప్పగలరని ఉపన్యాసమును ముగించిరి

[ఆంధ్ర]

ప ం ప్ర సా ద ము

రక్తశాసనము — దేహములోరక్తమునునించి శక్తిహీనులకు బలముకలిగించు దివ్యౌషధము మావద్దనే లభించును ప్రతివ్యాధికిచికిత్సచేయుసమయము ఉ 7 నుంచి 11 వరకు 4 నుంచి 8 వరకు

కవిరాజవైద్యశాల

ఘాలిపేటకొద్దు, హైదరాబాదుదక్కన్

తంతి అడ్రసు "సంఘోయి" స్థాపితము ౧౯౧౫

జీ. రఘునాథ్‌మల్, బ్యాంకర్

బ్రాంచీలు.—హెడ్ ఆఫీసు చాదర్ ఘాటు టెలిఫోన్ నెం ౨౪౪

పత్తర్ ఘట్టి " " ౨౦౯

సికింద్రాబాదు " " ౯౧౧

ఏజంట్లు. మెర్సర్స్—థామస్ కుక్ అండ్ సన్స్ ఇన్కార్పొరేటెడ్

అమెరికన్ యక్స్ప్రెస్ కంపెనీలకు శిరస్థాయిడెట్టు, ఏజంట్లు

ఏజన్సీలు.—లండన్, న్యూయార్కు, బొంబాయి, కలకత్తా మద్రాసు ఢిల్లీ ఆగ్రా, లక్నో అలీఘడ్, అలహాబాదు కాన్పూరు, కరాచి, సూరత్, పూనా, అహమదాబాదు బనారస్, బెంగుళూరు మొదలగునవి

ఓడదారి.—ప్రపంచమున ప్రతిచోట సముద్రసంచారమునకై "స్థలము బుక్" చేయబడును ఇందుకు టికెటు మొదలగునవి కూడ యిక్కడినుంచి ఇవ్వబడును.

తాత్కాలిక విమాన సర్వీస్ —యూరప్, హిందూస్థానం ఎంగ్లాండు టికెటు పార్సిల్ మొదలగువ టికెటుల వ్యవస్థ చేయబడును

ప్రామిసరినోట్లు.—బ్రిటిషు గవర్నమెంటు, మైసూరు గవర్నమెంటు, నిజాం గవర్నమెంటు యొక్క ప్రామిసరినోట్ల క్రయవిక్రయము చేయబడును

హోల్డర్లయొక్క మారకం, మరియు అన్నివిధములగు బ్యాంకులయొక్క పనిపాటలయందు లాభకరమైన సలహా యివ్వబడును.

బంగారు నగలు తక్కువవడ్డీకి గిర్వీయుంచబడును వివరములు జాబులు వ్రాసిగాని, స్వయముగవచ్చిగాని తెలిసికొనవచ్చును

మాట — మంతి

కృష్ణాజిల్లాలో శ్రీ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ... గోపాలకృష్ణయ్య శ్రీ ... కోపిల్లి హనుమంతరావు మరియు శ్రీయుతులు ... కృష్ణారావు పంతులు ... రామదాసుపంతులు, కాశీనాధుని నాగేశ్వరరావు, అయ్యదేవర కాళేశ్వరరావు డాక్టరు లంకా సుందరం మున్నగువారలు ... గోదావరిలో శ్రీయుతులు అల్లూరి శ్రీరామరాజు, భోగరాజు పట్టాభిసీతారామయ్య డాక్టరు వరగల ... మున్నగువారలు గుంటూరుజిల్లాలో శ్రీయుతులు కొండవెంకటప్పయ్యపంతులు, కొండ కృష్ణమాచార్యులు, కొల్లూరు సీతారామశాస్త్రి, ఉన్నవ లక్ష్మీనారాయణ, టంగుటూరి ప్రకాశం కోటంరాజు ... (కరాచీ సింధు ఆఫ్రికా వరకు) ... రంగ మున్నగువారలు నెల్లూరుజిల్లాలో శ్రీయుతులు గా ... రెజవాడ రామచంద్రారెడ్డి, ఆమంచర్ల సుబ్బకృష్ణారావుపంతులు సర్ ఆల్లాడికృష్ణస్వామయ్య వెంకటగిరి ... రెజవాడ గోపాలరెడ్డి, ... గార్లు శ్రీ శ్రీ వేదం వెంకటరాయశాస్త్రి దీమండలమే

చిత్తూరుజిల్లాలో శ్రీ శ్రీ ... బొల్లిని మునిస్వామినాయుడు, శ్రీయుతులు కట్టమంచి రామలింగారెడ్డి, సర్ సర్వేపల్లి రాధాకృష్ణయ్య, ... కృష్ణమూర్తి ... పార్థసారధి రాయణగారు ... రామకృష్ణారెడ్డిగార్లు కడపనుండి శ్రీయుతులు ... కట్టమంచి ... రెడ్డి, కొప్పురవు సుబ్రహ్మణ్యశెట్టిగారు ... కర్నూలునుండి శ్రీయుతులు సుందరం ప్రతాపరెడ్డి, గాడిచర్లహరిసర్వోత్తమరావు, డా. ... సుబ్బారావు, ఓ ... సర్వేపల్లి వెంకటనరసింహారావు పంతులుగార్లు ... శ్రీ శ్రీ ... కృష్ణమాచార్యులు ... శ్రీనివాసరావుపంతులు ... శ్రీయుతులు ... ఆచార్యులు, ... ప్రతాపగిరి వెంకటరామారావు, ... అనంతపురం నుండి శ్రీయుతులు ... ఆనంతకృష్ణశర్మ ... కల్లూరి సుబ్బారావు ప్రతాపగిరి రామమూర్తి ... రామచంద్రరావు ... వెంకటరమణగార్లు వంటి యువకనాయకులున్నారు వీరుకాక ప్రతిజిల్లాలోను ... ప్రముఖుల నేకులు యుందురు

* * * *

తూర్పు గోదావరిజిల్లా యువకనాయకులు ప్రసిద్ధిగాంచినవారు ఢిల్లీలో శ్రీయుత ... [మేనేజరు వీనస్ ఇన్సూర్యన్సు] ... అఖిలభారత కాంగ్రెసు సభ్యులుగానుండి ... నాయకత్వమును వహించుచూ ... శ్రీ V L ... గారికి కుడిభుజమై యున్నారు పాట్నాలో శ్రీచావలి వెంకట హనుమంతరావుపంతులుగారు "ఇండియన్ నేషన్" ఆంగ్లదినపత్రికకు ప్రధానసంపాదకులుగా నున్నారు అల్లాహాబాదులో శ్రీకొండూరి ఈశ్వరదత్తుగారు 'ట్వంటియత్ సెంచరీ'యను ఆంగ్లమాసపత్రికాసంపాదకులు మరియు శ్రీయుతులు ... పూడి పట్టాభిరాజు, ముద్దూరి అన్నపూర్ణయ్య, ... వెంకట్రావు, కుమ్మడిదల వెంకటసుబ్బారావు, సుసర్ల శ్రీరామనృసింహం, వి ఎల్ శాస్త్రి మొసలగంటి తిరుమలరావు ... పురుషోత్తం నరసింహదేవర సత్యనారాయణ, కొవ్విడిలింగరాజు, బులుసు వెంకటేశ్వర్లు, ఎస్ జి అచార్య మున్నగు యువకనాయకులు ఆంధ్రదేశములో ప్రఖ్యాతి గాంచియున్నారు.

Notice

The public and policy-holders are requested to note that the branch office of the Venus Assurance Company Ltd (Delhi) Market Street has been shifted to Dady Mansions upstairs opposite the K E M Hospital Secunderabad from the 1st July 36

ప్రకటన

పాలసీహోల్డరుకున్ను యితరులకున్ను యిందుమూలమ్ముగా తెలియజేయునదియేమనగా వీనస్ ఎస్యూరెన్సుకంపెనీ లిమిటెడ్ (ఢిల్లీ) మార్కెట్టు వీధిలోనుండి యెత్తివేసి, సికింద్రాబాదు కె యి యం హాస్పిటలుకెదురుగానుండు దాదిమాన్షన్సు మేడపైభాగమునందు ౧ వ జూలై ౩౬ నుండి వుంచబడినది

M H Zama

Chief Agent

ఇందుమూలమున సజ్జనులకు తెలియజేయున దేమనగా

మేముమిగులశ్రద్ధతో సాగ్‌సుందర్ (Curry Powder) అను ఒకచూర్ణము (Powder) తయారు చేసియున్నాము ఈచూర్ణము మిగులసువాసనగలిగి మిక్కిలి అందముగానుండును దీని ఉపయోగమువలన అన్నిశాకములు మిగుల రుచికారిఅయ్యి మిక్కిలి సువాసనఇచ్చును శాఖములలో నెయ్యి,నూనె, ఉల్లిగడ్డతప్ప ఉప్పు, మిరియము మసాలా (సువాసనద్రవ్యములు) ఇకఏవిధమైన వస్తువులను యచక్కరలేదు వీటియన్నిటికిబదులు ఈచూర్ణము ఉపయోగించవలయును దీనివలన శాఖములు, పచ్చళ్ళు, చారు ఇత్యాదివన్నియు మిక్కిలి రుచిగా, మనోహరముగా కాగలవు

దీనివెల—ఒకపౌండ్ (అర్ధసేరు)	డబ్బ	రు	౧	౧౦
,, (పావు ,,)	,,		అ.	౫ పై ౬
,, (అర్ధపావు)	,		అ.	౨ పై ౮

ఇట్లు

జగ్ మోహన్ స్టోర్స్

షాహరాహా ఉస్మాని, తార్ ఆఫీసుయెదుట, హైదరాబాదు దక్కన్

౪ వపేజీ తరువాయి

శృంగేరి స్వాములవారికి బహిరంగసభలో ప్రశ్నలు

స్వామివారు అనాథప్రేత సంస్కారమునకు ప్రాయశ్చిత్తము విధించుట

(స్వ.వి.)

భువనగిరి.

౨౨-౯-౪౫ శ్రీజగద్గురు శంకరాచార్య దక్షిణామ్నాయ శ్రీశృంగేరిస్వాములవారు దయచేసి గంజుసమీప మానుమదాలయమున నిలచిరి, గంజులోని ప్రజలు ఊరేగింపుజరిపి పూజించిరి. ౨౫-౯ నాడు ఊరేగింపుతో భువనగిరి గ్రామములో ప్రవేశించి గ్రామపురోహితశ్రేష్ఠులగు బ్ర|శ్రీ. రాజగోపాలంగారిగృహమున బసచేయించిరి. భోజనసమయమున ఇతరబ్రాహ్మణులతో పాటు బ్ర.శ్రీ పుల్లేపురాజారావుగారును లేచుటకు సిద్ధముగా నుండ, "మీకొమారుడు క్రైస్తవశవము మోయుటచే ప్రాయశ్చిత్తము చేసుకొననిదిపంక్తికి అర్హులు గారని, బ్ర|శ్రీరాజగోపాలంగారనిరట. "అది క్రైస్తవశవము గాదు, నాకుమారునితో పాటు ఆఫీసుగుమాస్తాగానున్న మొదిలియారుశవము, వారిబంధువులు సమీపమున లేకుండుటచే అత్యవసరమునితోచి ౩సం||క్రిందట "అనాథప్రేత సంస్కారం, కోటియజ్ఞఫలం లభేత్" అను వాక్యోక్తిననుసరించి నిష్కామ్యముగా ఆపని చేయించితినని శ్రీరాజారావుగారు ప్రత్యుత్తరమొసంగిరట. అందుపై శ్రీ జగద్గురుస్వాములవారు అశుచిదోషముండును గాన ప్రాయశ్చిత్తమవసరమని సెలవిచ్చిరట. అయితే ఆపాపమునకు ప్రయోగదర్పణమందును, వైద్యనాథీయమందును విధించియున్న ప్రాయశ్చిత్తము చేసికొంటిననివిన్నవించుకొన. అగ్రంధములను తెచ్చి చూపెట్టి [illegible] తీసుకొన్నారని రట. తిర్వాత రాజారావుగారేమిచేసిరో! సాయంత్రము ౫ గంటలప్పుడు గ్రంథాలయ కార్యకర్తగారు స్వాములవారినిదర్శించి అస్పృశ్యతను గురించి అభిప్రాయము నడుగగా "అది యీనాటికి అనేకపత్రికలలో ప్రకటింపబడినది. గ్రంథములుగూడ ప్రచురింపబడెను" అని తెల్పిరి. అందలి యభిప్రాయమేమని తెలియగోర "నది చెప్పుటకవకాశము లేదు, ఆపత్రికలు, పుస్తకములు తెప్పించుకొనిచూడుము" అని సెలవిచ్చిరట. ఆదినపు సాయంత్రము ౬ గంటలకు కోచంవారి ఇంటియెదుట బహిరంగసభలో మానవధర్మమును గురించి తేటతెలుగుమాటలతో సర్వజనులకు సుబోధకముగా నొకగంటకాలము నుపన్యసించిరి. వారి ఉపన్యాసము పూర్తికాగానే కొందరుశ్రోతలు లేచి పరమాత్మ తత్వమునుగురించియు, వానిని పూజించు విధానమును గురించియు కొంత బోధింపవలెనని ప్రార్థించిరి. కాని "స్వాములవారు పరమాత్మయు పరమాత్ముడు సర్వశక్తి సంపూర్ణుడు సర్వత్రయున్నవాడు, తెలిసి తెలియకయెట్లు పూజించినను పుణ్యమే కలుగును. తెలిసి తెలియక యెట్లు తాకినను అగ్ని కాలునట్లు" అని చెప్పి తొందరగా వెడలిపోయిరి. స్వాములవారు మా ప్రార్థనను నంగీకరింపరైరి గదా యనియు, తెలిసి తెలియక జేయు పశుబలులు మొదలగుపూజలచేగూడ పుణ్యమే కలుగునాయనియు ప్రజలలో కొందరకు సంతృప్తి కలిగెను. స్వాములవారు తెల్లవారి నగరము వైపు బయలుదేరిరి. హైదరాబాదులో నాలుగు మాసము లుందురని తెలియుచున్నది. అచ్చటిప్రజలనెట్లు సంతృప్తి పరతురో!



శ్రీగురునారాయణఏకాంగిస్వాములవారు

సదాశివపేట జూలై ౩

సింహపురి పీఠాధిపతులును, వైశ్యకులగురువులునగు శ్రీగురునారాయణ ఏకాంగిస్వాముల వారు యీగ్రామమునకు విజయము చేసి యుండిరి. ఆస్థానపండితులగు బ్రహ్మశ్రీ బి. సుబ్బనరసింహశాస్త్రులు, సాహిత్యశిరోమణి కె.ఆర్. నటరాజశర్మగారును, ప్రతిదినము ధర్మోపన్యాసముల నిచ్చుచున్నారు. ఈగ్రామమున బ్ర|| వే|| సుబ్బనరసింహశాస్త్రులవారు సనాతనధర్మమును గురించి ఉర్దూభాషలోను, "వైశ్యధర్మము" అను విషయముపై కన్నడభాషలోను, శ్రాద్ధవిధానమును గురించి ఆంధ్రభాషలోను ఉపన్యాసములు చేసిరి. సదాశివపేట వైశ్యసంఘమువారు భిక్షాపాదపూజల నొనర్చిరి. [illegible] రిదినము సంగారెడ్డి పట్టణమునకు వీడ్కొ[illegible]

పారిశుద్ధ్యము సరిగాలేదు

[స్వకీయ విలేఖరి]

ఇప్పటూరు ౩౦-౯-౪౫ ఫ.

ఈగ్రామము మహబూబునగర్ తాలూకాలో చేరినది జిల్లా మహబూబునగర్ నుంచి ౧౫ మైళ్లదూరమున నున్నది. మహబూబునగర్ నుంచి నవాబుపేటకు బాట, బాడుగ మోటారుబస్సులు ఉన్నవి. ప్రతిమనిషికి బాడుగ ౬ అణాలు నవాబుపేటనుంచి యిప్పటూరుకు కాలిబాట యున్నది. గ్రామములో పారిశుద్ధ్యపు ఏర్పాటు మంచిగాలేదు. ఇచ్చట ప్రభుత్వ పాఠశాలయున్నది, ౪ ఉపాధ్యాయులు, ౧౨౫ విద్యార్థులు ఉన్నారు. ఇచ్చట వారమునకొకసారి సంతజరుగును. అచ్చటికి సమీపగ్రామములవాండ్లు వ్యవహారముకొరకు వచ్చుచున్నారు. గ్రామస్థుల అభిప్రాయము ఒకపోష్టు ఆఫీసు, ఒక బాలికలపాఠశాల కావలెనని యున్నది. వర్షము అగుటచే రైతులు వ్యవసాయపనులపై యున్నారు. ధాన్యములు భూములలో వేయుచున్నారు.

౧. సాహిబ్జాదా అవ్వల్ తాలూక్దారునుంచి అవ్వల్ తాలూక్దారు క్రొత్త బంగ్లాలోకి తేది ౨౬-౯-౪౫ ఫ. లో గురువారమునాడు మౌల్వీ ఖాజ అబ్దుల్ సలాము (మొహతెమీము, సదరుఖజాన) గారి నిగరానిలోకి పోయియున్నది.

ఉద్యోగుల మార్పులు

౨. మౌల్వీమహమ్మదు అసర్ అలి (మదదుగారుమాల్, జిల్లామహబూబునగర్) గారు పూటునూరుతాలూకా తహశీల్దారు స్థానమునకును, రాయభవానిప్రసాద్ (తహశీల్దార్, తాలూకా పూటునూరు) గారు మహబూబునగరు జిల్లా మాల్ మదద్గారు స్థానమునకును ఒడిరి.

3 మౌల్వీమహమ్మదు అహమ్మదుల్లా (నాజము అదాలతు, జిల్లా మహబూబునగర్) గారు [illegible]కోరిళ్లో ముంతకిల్ అయినందున మహబూబునగర్ అదాలత్ నాజముగారిస్థానములో మౌల్వీమిర్జామహమ్మదు అలిబేగుగారు వచ్చియున్నారు.

ఔరంగాబాదులో

ఔరంగాబాదులో ౨౪ అమర్దాదు సన ౧౩౫౪ ఫ. లో పురపాలక సంఘసభలో స్థానిక సినిమాహాలులు తనిఖీ చేయుటకును వాటిలో ఉన్న లోపములను సరిచేయుటకును తీర్మానించబడెను. సాయంత్రము ౬ గంటలకు పురపాలక సంఘాధికారులు సికందర్ సినిమా మరియు గుల్జార్ సినిమా భవనములను పరిశీలించిరి. సికందర్ టాకీస్ లో యిదివరకు వుండిన కలపవస్తువులు పూర్తిగా మార్చవలెననియు, తలుపులు క్రొత్తవి చేయించవలెననియు, స్త్రీల దారియొక్క తలుపు మార్చవలెననియు, ఈమార్పులు పూర్తియగువరకు పై సినిమాప్రదర్శనములు ఆపిఉంచవలెననియు ఆజ్ఞాపించిరి. ఇట్లు పూర్తి ఫిల్ము ప్రదర్శనములను ఆపినందున, "సులోచన సంగీతసభ" వాండ్రు నాటక ప్రదర్శనములు జరుపుచున్నారు.

గుల్జార్ సినిమాలో కొన్ని ముఖ్యములైన మార్పు లవసరములని, ఒకవారముదినముల గడువిచ్చుచు, స్త్రీలు కూర్చుండుస్థలము కేబిను వద్దనుండి మార్చవలెనని ఆజ్ఞ యిచ్చిరి.

చక్కెర పరిశ్రమ

మొదటిపేజి తరువాయి

ఈస్టు

మొలేసనుతో "యీస్టు"ను [illegible]రు చేయు విధానము మనహిందూదేశములో [illegible]కను చాల క్రొత్తగానుండుటచే ప్రస్తుతకా[illegible] విపరీతమున కనుకూలించువనుట అసంభవము.

ఎరువు

మొలేసను యథారీతిగా ఎరువుగా నుపయోగించుటకు తగియున్నప్పటికిని, దానిని బాగుగా నీటితో పలుచపరచి ఉపయోగింపవలెను. దానిని ఉపయోగించు విధానమును రైతులు విమర్శగా తెలిసికొనవలసియున్నది. మొలేసనును బూడిదయగునట్లు, మాడ్చివేసినచో అందులో ముఖ్యమగు పొటాషియము సంబంధములగు లవణము [సాల్టు] అన్నియు పోటాష్ క్రింద విడిగా తయారగుచున్నవి ఈపొటాషు మొక్కల జీవితాధారముగనున్నది ఆకులు, గడ ఏపుగా పెరుగుటకు పొటాషు ముఖ్యముగా నవసరము. ఎకరము చెరకుపైరునకు సుమారు ౧౦౦ పౌనులు ౧౫౦ పౌనులవరకు పొటాషు కావలయును భూమిలోనుండి పొటాషియము లవణము లను చెరకుగడ భుజించుచున్నది. ఆగడనుండియే అవన్నియు మొలేసనులో పరిత్యజింపబడుచున్నవి. కనుక వాటిని తిరుగ మొలేసనునుండి సులభముగా గ్రహింపబడు స్థితిలో భూమికర్పించుట మనపనియైయున్నది ఇట్లుచేసినచో, మొలేసనుమీద వచ్చెడిలాభముకూడ నధికమగుచున్నది.

రోడ్లపూత

మైసూరు సంస్థానములోను, మరికొన్ని యితరప్రదేశములలోను మొలేసనును తారుకుబదులు రోడ్లపై వేసి అందమైనరోడ్లను తయారు చేయుటకుగా నుపయోగించుచున్నారు. దీనిచే రోడ్లు చల్లగాను, గట్టిగాను ఉండిరోడ్లు స్థిరముగానుండును. ప్రతిజిల్లాబోర్డు అధ్యక్షుడుపూను కొని ఈమొలేసనును రోడ్లనిమిత్తమై వాడినచో చాలమట్టుకు మొలేసనునిలువ తగ్గుట కాధారముగలదు

పిప్పరమెంట్లు

పట్నాటూరులలో [illegible]చేయుటకుగాను ఈమొలేసను నుపయోగించుచున్నారు. కాని బెల్లముధర, పంచదారధర తగ్గుటచే మొలేసను వాడుకతగ్గినది

నిప్పు

మొలేసను చెరకుపిప్పితో కలిపి తగులబెట్టినచో ఎక్కువ వేడిమివచ్చుచున్నది. బగాసె తక్కువగానున్నప్పుడు గాని, వంటచెరకుధర అధికమైనప్పుడు గాని మొలేసను కొంత ఉపయోగపడవచ్చును. వీటికి ప్రత్యేకముగనొక కొలిమి కావలసియున్నది కొన్ని దేశములలో మొలేసను [illegible]పెస్సుమడ్డితో కలిపి ఇటుకలవలె చేసి తగులబెట్టుచున్నారు.

ఆల్కహాలు

అన్నిటికన్నను ఉత్తమమైనదియు, లాభకరమైనదియు నగుమార్గము పవరు ఆల్కహాలు తయారుచేయుట. పెట్రోలుకన్న పవరుఆల్కహాలు మంచిగుణములుకలదియై మోటారు ఇంజనులు వగైరాలకెక్కువ ఉపయోగముగానున్నది మొలేసనుకన్న చౌకగా మరేపదార్థము గాని దొరకదు. అదియునుగాక ఏటేట పెంటంకములేక నిత్యము మొలేసను దొరకుచున్నది. ఫ్రాన్సు, జర్మనీ, అమెరికాలలో పవరుఆల్కహాలు ఇంజన్లకు వాడబడుచున్నది. మహాసంగ్రామ సమయమున జర్మనీ ఆల్కహాలును "బెంజాలు" తోకలిపి మోటార్లకు అమితముగా వాడినది ఇది పొగ మొదలగునవిక్క, తిన్నగాను తాపిగాను కాలి ఎక్కువశక్తి నిచ్చుచున్నది. ఈఆల్కహాలు పరిశ్రమాభివృద్ధిచేసినచో ఈవసీనకాలము[illegible] వర్ధిను[illegible] మొలేసనువంతయు ఉపయోగపడుచు ఎక్కువలాభము పొందుటకు వీలగుచున్నది,

పరిశోధన

ఇప్పటికిని ఏ[illegible] మిక్కిలి యంత్రముల [illegible]నవో ఎకరమును నిర్ణయింప జాలకుండిరి [illegible]ది ఇంకను పరిశోధనల గావించుచు నేయున్నారు. కొలదికాలములోనే వాటిఫలితము[illegible] లోకమునకు [illegible] లేదు మొలేసను ఉపయోగమును మంచిలాభకరమగు మార్గమును కొని తేగలిగినచో పరిశ్రమ కొయ్యపుల్లు [illegible] ముఖ్యముగను. ఆరంభదశలో చక్కెర పరిశ్రమకు బాగుగా వృద్ధిలోనికి తేగలు అవకాశము గ[illegible]చున్నది [illegible] ప్రభుత్వము శ్రద్ధవహించి పరిశ్రమాభివృద్ధికి కొంత స్వయంప్రయాసములకోర్చి [illegible]పరిశోధనల గావించి కొద్దికాలములోనే మన దేశము పరిశ్రమను దృఢముగా నెలకొల్పి భారతభూమి కోల్పోయిన కుమారశ్రేయములో నొకటైనదగు యీ చక్కెరపరిశ్రమను మరల తీగములతో మాతృదేశమునర్పించి మాతృఋణమును తీర్చుకొన్నవారమగుదుము. బ్రిటిషు ప్రభుత్వము జరుగు[illegible] [illegible] మనదక్కను రాజ్యాంగమునకూడ ఈ పరిశోధననిమిత్తమై ప్రత్యేక యేర్పాటులు ఇప్పుడే శ్రద్ధగా సాగించుచ లేని త్వరలోనే నిజాము[illegible] [illegible]ష్ట్రమున నెలకొల్పబడుచున్న పరిశ్రమాలయములు తయారుగావించు మొలేసను[illegible] [illegible]ములో ఉపయోగించదగ్గ ప్రయత్నమున నే జరుగుచేరీవాయింపగలరు అప్పుడుఆలోచించుచుకూర్చున్న కాలుకాలినపిల్లి వాటముగను [illegible] కొంత ప్రోత్సాహముకూడ కావలసియున్నది. ఇవిరెండును సంప్రాప్తించి కార్యసాఫల్యము త్వరలో లభించగలదని నమ్ముచున్నాను.

రోడ్లపై ప్రత్తిపరచు పద్ధతి

అమెరికా ఫెడరల్ ప్రభుత్వము వారు అనేకరోడ్లపై ప్రత్తివేసి వానిపై [illegible] [illegible]చి [illegible]క్షించుచున్నారు ఇదివరకు అమెరికాలో [illegible] ఆక్కడి అవసరములకు [అవసరమైన] లు నూలుపరిశ్రమలకు] సరిపోను మిగతది ఇతరదేశములకు ఎగుమతిచేయు[illegible]చుండెడివి. ఇప్పుడు అంతయు అక్కడనే ఖర్చు[illegible] [illegible] క్రొత్తపద్ధతిచే అవకాశమేర్పడినది. ఈప[illegible] చేయుటకై ఫెడరల్ ప్రభుత్వము వారు ౧౫౦౦౦౦౦ డాలర్లు ప్రత్యేకించి యుంచినవి. అమెరికా సంయుక్తరాజ్యములో అనేకరాష్ట్రములు గిలవుగడా[illegible] లో [illegible]ములు గాని ఈక్రొత్త రోడ్లవిషయమై పరీక్ష చేయుదలచుచో ఆరాష్ట్రమునకు ప్రత్తి, దానికి సంబంధించిన సామానుకూడ[illegible] ఒసగబడును. మొదట ఈప్రత్తిరోడ్ల పద్ధతి దక్షిణకారొలినాలో పరీక్షించబడినది అపరిమితవిజయమందుటచే ఇపుడు ప్రతిరాష్ట్రమును ఈవిషయమున శ్రద్ధవహించుచున్నది. కారొలినాలో మొదట ఉపయోగింపబడిన ప్రత్తిరకపురోడ్డు ౫౦౦ అడుగులు పొడవుమాత్రమే. ఇపుడు ౨౮ రాష్ట్రములు ఫెడరల్ ప్రభుత్వమునుండి ద్రవ్యసహాయము కోరుచు దరఖాస్తులను పంపినవి. ఈక్రొత్తరకపు ప్రత్తి అస్ఫాల్టురోడ్డులు ఎందులకు [illegible] [illegible]ని రెండేండ్లకాలముతర్వాత చూచ[illegible] టవేయ[illegible]డినపుడు ఎంతదిట్టముగను తేదట్టముగనుండినవి. ఇదే ౫౦౦ డవుగల సామాన్యమైన రో[illegible] రకాలను సరియైన స్థితిలో డాలర్లుఖర్చుఅగును. ఈ[illegible] లకు మొత్తముమీద ఏమిం[illegible]

కావలెను:

[illegible] మరియు [illegible] మాస్టర్ తరగతులకు [illegible] [illegible]

తనమాతృభాషాజ్ఞానము లే
నిభారతీయుని
ఏమనవలెను?
అతనిని భారతీయుడని
చెప్పదగునా?"

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA
HYDERABAD-DECCAN
The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper
for H.E.H. The Nizam's Dominions.

పత్రికలకు
నిజాంరాష్ట్రము ఎనిమిది
జిల్లాలలోని ఆంధ్రుల
లో వివాదగ్రస్తవృద్ధికి
సాధనము? గోలకొండ
పత్రికలో ప్రకటనము

Vol. 11. | Thursday 16—7—1936 | No. 20

ఇంగ్లాండులో ఇండియా విద్యార్థులు

ఒకవిద్యాభిమాని

మన హిందూదేశములోనుండి ఇంగ్లాండు కు చదువుటకై పోవువారి స్థితిగతులను కని పెట్టి కావలసిన సహాయముచేయుటకై ఒకప్రభు త్వాధికారి ఇంగ్లాండులో నుంచబడియున్నా డు. అయన ఉద్యోగము "హైకమీషనరు" అని పిలువబడుచున్నది హైకమీషనరు చేయ వలసినపనులు ఇంకనుకలవుగాని వానితో మన కిప్పుడు పనిలేదు.

ఈయధికారి పక్షమున నిటీవల యొకనివేది క ప్రకటింపబడినది. ఇదిఒక సంవత్సరమున మాత్రమే. నివేదికకాలము ౩౦ సెప్టెంబరు ౧౯౩౫తో పూర్తియగుచున్నది. అనగా ఇంచు మించు మన ౧౩౪౫ ఫసలి నివేదికయిది యని చెప్పవచ్చును. ఈనివేదికలోని యనేకాంశము తెలిసికొనుట మనదేశపు విద్యార్థులకును, ...ని పరదేశములకై పంపునుత్సాహముగల ...ంద్రులకును ముఖ్యమని నాకుతోచు

...రిలో హిందూదేశమునుండి,
...కా, యూరపుఖండములో
... విశ్వవిద్యాలయములకు
...త్తముసంఖ్య ౨౦౦౦.
...వెళ్లుచుండలేదు.
...సంవత్సరములక్రిం
...మాత్రమే. ౧౯౨౦
...వాళ్లు సంవత్సర
...ది. అప్పటినుం
...పెరిగి ఇప్పుడు
...వివిధ

ప యత్నించిరి. ౬౧౫గురి దరఖాస్తులపంపి యు ...ంచగా వారిద్వారా ౪౬౫మందికిప్రవేశము దొరకినది. ఈవిషయమున కష్టమగుటకు కారణ మేమనగా ఇంగ్లాండులో ప్రవేశముగోరువారు ఒక ఇండియావిద్యార్థులేకాక, ఇతర వలస రా జ్యము లవారుకూడ నైయున్నారు. ప్రపంచమం దలి అనేక రాజ్యములవారి నీవిశ్వవిద్యాలయము లు కొంతవరకాకర్షించుచున్నవి కనుక ఇం గ్లాండుభారము అధికమగుచున్నదట!

ఇంత వ్యయభారమున్నను, ఎక్కువ విజ్ఞాన ము సామర్థ్యము, వృద్ధిమార్గమున నున్న వారము మాత్రమే కాక, ఇండియాలోని విద్యాలయము లందుకల అవకాశములవలన లాభము పొందక యో, ఇక్కడిపరీక్షలలో నిలువలేకయో పలు వురు విద్యార్థులు ఇంగ్లాండునకు వెళ్లుచున్నారు ఇందునకు కారణమేమో సులభముగానే తెలి యుచున్నది ఇంగ్లాండులోని డిగ్రీలు పొంది తిరిగివచ్చినవారికి పెద్దయుద్యోగములు ప్రభుత్వ మువారిత్తురని యాశలుకలవు. కనుక సామర్థ్య ము తక్కువగానున్న లోపము తొలగిపోగలద తలంచుచున్నారు. కాని నొప్పఉద్యోగము లసంఖ్య ఎంతో పరిమితమైయున్నది. ఇవి ఎం దరికి లభింపగలవు? ప్రతియొకనికి దొరకజాల వుకదా. ఈయంశమును తెలిసికొనక ద్రవ్యము ను వ్యయముచేయుచున్న వారినిగురించి నివేదిక లో విచారమును దెలుపుచున్నది ఇదిముఖ్యము గా గమనింపదగిన యంశము.

అనేకులు న్యాయశాస్త్రపరీక్ష (బారిస్టరీప దవి)కొరకు మననిజామురాష్ట్రము నుండి కూడ వెళ్లవచ్చుట కనుపడుచున్నది. హైదరాబాదు రాజ్యమున న్యాయస్థానములందు పనిచేయుట లో బారిస్టరులయినవారికికల అధిక్యతఏమియు లేదని చెప్పుటలో తప్పులేదు. మనరాజ్యములో (౧) అవ్వలుదర్జా వకాలతు పరీక్షలోను (౨) జ్యూడిషలుపరీక్షలోను (ఈపరీక్ష ఇటీవల అపి వేయబడినది.) (౩) ఉస్మానియా విశ్వవిద్యాల యపు ఎల్.ఎల్.బి. పరీక్షలోను, (౪) పరరాష్ట్ర పు (మద్రాసు మొదలగు) విశ్వవిద్యాలయపు బి.ఎల్. పరీక్షలలోను కడతేరినవారందరకును ఒకేవిధమగు సనదులు ఇయ్యబడుచున్నవి. ఆ టిస్థితిలో 'అధికవ్యయసాధ్యమగు బారిస్టరీపరీ క్షవలన పొందుచున్న అసాధారణమగు అర్థిక లాభముకనుపడుటలేదు. ఎందరో బారిస్టరులై వచ్చినవారురాగానే, వృత్తిలో ప్రవేశించక, స ర్కారి ఉద్యోగమునకై నానావిధముల ప్రయ త్నపడుట చూచుచున్నాము. ఇదివిచారకరమై నసంగతి వీరు బారిస్టర్లగుటకై చేసిన వ్యయము వేరువిధముగా వారియాభివృద్ధికి ఎంతో అనుకూ లము కలిగించియుండెడిది.

పైయంశములవలన మనము గ్రహింపదగినదే మనగా, ప్రస్తుతపరిస్థితులలో మనయువజనులు, ఇచ్చటి విశ్వవిద్యాలయములందు తమ ప్రతిభను ప్రకటించి జయమునొందదగును. తరువాత అ సాధారణ అవకాశములుగలవారు ఇంగ్లాండుకు గాని,యూరపు విశ్వవిద్యాలయములకుగాని వె ళ్లిరావచ్చును. ఇక్కడిపరీక్షలలోనే జయింప జాలనివారు అచ్చటికివెళ్లి ప్రవేశము పొందక జయమునొందక వృథావ్యయముల చేయుటనిరు పయోగము. ప్రభుత్వమువారు ఇంగ్లాండులో ని డిగ్రీలకు అనవసర ప్రాధాన్యతనిచ్చుట మా నుకొనినచో, ఈదురాకర్షణము మన దేశీయు లగు విద్యార్థులను, వారిపెద్దలను వదలిపోగలద దని హిందూపత్రికా సంపాదకుని సూచన ప్రశంసార్హము.

మున్నూరుకాపు నవయువకమండలి హైదరాబాదు

మహాజనసభ

౧౦ వ జూలై శుక్రవారమునాడు ... మియాబజారువందలి శ్రీయుత ఎల్లెం న...రాయణగారి గృహమున మున్నూరుకాపు యువకమండలి మహాజనసభ శ్రీయుత బి. ఎస్ సెట్టిగారి అధ్యక్షతక్రింద జరిగినది. మండలికా ర్యదర్శిగారగు శ్రీ ఎల్లెం సత్యనారాయణగారు గత సంవత్సరనివేదికను చదివిరి. నూతన సంవ త్సరమునకై ఈక్రిందివిధమున ఎన్నికలుజరిగెను.

అధ్యక్షులు:-శ్రీ ఎల్లెం సత్యనారాయణగారు
ఉపాధ్యక్షులు:-శ్రీ పి. శంకరయ్యగారు
కార్యదర్శి:-శ్రీ ఏ. ఆర్. బాబయ్యగారు
సహాకార్యదర్శి:-శ్రీ కొప్పుల వెంటయ్యగారు
కోశాధిపతి:-శ్రీ తుంగా రామబాబుగారు

కార్య నిర్వాహక సభ్యులు

శ్రీయుతులు కొమ్మురంగయ్య, బండారు న రసింహం, అది ముకుందయ్య, నీలకంఠచంద్ర య్య, పర్వతాల విఠలరావు, పల్లెల లక్ష్మీనారా యణ, కంచర్ల నారాయణస్వామి, బోజ్జం ఆది నయ్య, పురంసెట్టి నారాయణరావు, లోకనా థం, ఆల్లాడి నాగయ్య, గొల్లపల్లి ఆంజయ్య, బి. ఎస్. సెట్టిగార్లు.

మండలియొక్క విద్యాశాల స్వచ్ఛందసే వక దళశాఖలయొక్క స్కీములను తయారు చేయుటకు మూడు ప్రత్యేక ఉపసంఘముల నే ర్పరచుట కార్యదర్శిగారికి అధికారమియ్యబడి నది.

సభ సుమారు సాయంకాలము ౪ గంటల కు ప్రారంభమై రాత్రి పది గంటలకు ముగిసె ను. కార్యక్రమములో సభ్యులు అత్యుత్సాహ ముతో పాల్గొనిరి. సభ ముగిసినపిదప శ్రీఎల్లెం సత్యనారాయణగారు సభాసదులను తేనీరు సత్కరించిరి.

---

tor K. Balakrishna Roddy.